# సినీ గూఢచారి

బాండ్ 007

సంపుటి : 1
సంచిక : 2



125 పైసలు

సూపర్ సెన్సేషనల్ ఫిల్మ్ మేగజైన్

రాజకీయ రంగప్రవేశం చేయాలన్న తలంపు ఉన్న దర్శకుడు భారతీరాజా.... ఈమధ్య ఖద్దరు దుస్తులే ధరిస్తున్నారు.



# భాగ్యనగరంలో హోటల్లో విజయలక్ష్మి బాతుగోడివ!

"శాలివాహన ఫిల్మ్స్" వారి "నేటి స్వతంత్రం" .... చిత్రంలో నటించేందుకు మద్రాస్ నుండి భాగ్యనగరానికి వేంచేసిన "నటి విజయలక్ష్మి".... లకడీకాపూల్ సమీపంలోని హోటల్ కృష్ణాలో విడిది చేసింది. ఇలానే హోటల్ అశోకాలో బసచేసిన నటుడు "బాలాజీ" .... విజయలక్ష్మికి ఫోన్ చేసితన రూంకు రమ్మని ఆహ్వానిస్తే....

"బేవర్స్ కాతా !! వెళ్ళితే మాత్రం ఏం ఉపయోగం" అనుకుందేమో ?? విజయలక్ష్మి వెళ్ళలేదు.

విజయలక్ష్మి ఎంతసేపటికీ రాకపొయ్యేసరికి. విజయలక్ష్మి ఉంటున్న రూం నెంబర్ —288కు బాలాజీయే వచ్చారు. బాలాజీ గదిలో దూరటంతో భజన కార్యక్రమం ప్రారంభమయింది. ఆ గది తలుపుకు ఓ చిన్ని రంధ్రం ఉంది.... ఆ రంధ్రం లోంచి లోపల నటీనటుల మధ్య జరుగుతున్న బూతు భాగోతాన్ని కొందరు యువకులు ఆసక్తితో .... ఒన్ బై ఒన్ గమనిస్తూ ఆనందపడిపోతున్న సమయంలో.... వీర్ని గమనించిన రూం సర్వీస్ బాయిస — వీరిని మందలించపోయారు....

దాంతో అల్లరి, ఆగం, గొడవ, కుమ్ములాట ప్రారంభం.... ఈ కుమ్ములాటతో, తమ కుమ్ములాట ఆపి బయటకు వచ్చిన బాలాజీని విజయలక్ష్మిని నానా అల్లరీ పెట్టి మరీ వెళ్ళిపోయారు.

దీంతో రెచ్చిపోయిన బాలాజీ... నేను రమ్మన్నప్పుడు నా రూంకే వస్తుంటే ఈ గొడవంతా ఉండేది కాదుగా అని కసురుకుంటూ తన హోటల్‌కు వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత అదే గదిలోకి మరో ఇద్దరు ప్రొడక్షన్‌కు చెందిన పురుష పుంగవులు దూరి తమ దూల తీర్చుకురావటం .... మన ప్రతినిధి గమనిస్తూనే ఉన్నాడు.

డాట్ డోర్‌కు వచ్చినపుడు కూడా ఓ పద్ధతి ఓ డిగ్నిటీ మెయింటెయిన్ చేయని ఈ గలీజ్ జాతిగురించి వింటుంటే మీకు వెగటు పుట్టటం లేదా ???

## ఇది మీకు తెలుసా?

* ప్రపంచంలోకెల్లా అతి పెద్ద "డ్రయివ్ ఇన్ థియేటర్" అమెరికాలోని "లిన్" అనే ప్రదేశంలో ఉన్న "లఫుడ్ ఓపెన్ ఎయిర్ థియేటర్" 5000 కార్లలో కూర్చుని.... ఈ థియేటర్‌లో ప్రేక్షకులు ఒకేసారి సినిమా చూడవచ్చు.

# సినీ గూఢచారి

editor & publisher VATLURI NARAYANARAO

business manager V. SHANKAR

artist SUCHAN

బాండ్ 007

సంపుటి : 1

సంచిక : 2

SUDHA PUBLICATIONS, VIJAYAWADA 520 011


## ఓ చిన్నమాట

"ఈ సైజులో.... తెలుగులో పత్రిక నడవదు" అన్నారు కొందరు .... "ప్రయోగాల పేరుతో చేతులు కాల్చుకోవద్దని" హెచ్చరించారు మరి కొందరు.... "తెలుగు పాఠకులు పత్రిక చేటంత ఉంటేనే కొంటారు తప్ప.... ఈ సైజులో ఉంటే కొనరంటూ" సూచించారు ఇంకొందరు.

ఎవరెన్నన్నా— ఎవరేమన్నా.... మాకు తెలిసిన నిజం.... మేం నమ్మిన సూత్రం.... ఒక్కటే— తాను చెల్లించిన మూల్యానికి తగిన ప్రతిఫలం ఏ పత్రికయినా పాఠకులకు యివ్వగల్గితే.... కొనే పాఠకులు అది చేటంత పత్రికా పీటంత పత్రికా అన్నది ఆలోచించరు.... తప్పక కొంటారు .... కొని చదువుతారు.

ఈ నిజం మరోసారి మన 'సినీ గూఢచారి' విజయంతో నిర్ధారణ అయింది. 125 పైసల మూల్యం చెల్లించి ఈ పత్రికను కొన్న పాఠకులెవరూ ఏమాత్రం అసంతృప్తి చెందలేదన్న నగ్నసత్యాన్ని.... కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతున్న మా ప్రియ పాఠకుల ప్రసంశా లేఖలే ధృవపరుస్తున్నాయ్....

ముఖ్యంగా కొందరు పాఠక మిత్రులు.... ఏజెంటు మహాశయులు "కవర్ పేజీ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని. సెంటర్ బ్లోఅప్ కలర్‌లో వేయాలని.... ఈ పత్రిక మరే పత్రికనూ పోలి ఉండకుండా ఓ వినూత్న ఒరవడిలో ఈ పత్రికను తీర్చిదిద్దాలని సూచించారు....

తప్పక వీరి సూచనలు పాటిస్తాం.... తెలుగు నాట పాఠకులు ఈ పత్రికపట్ల మాకు అందించిన ఈ అపూర్వ ఆదరణ వృధాపోదు. అతి త్వరలో.... వందకు మించిన పేజీలతో.... రెండు రూపాయలకు మించని వెలలో .... 21వ శతాబ్దం వైపు సూపర్ సోనిక్ వేగంతో దూసుకుపోతున్న ఈనాటి తెలుగు పాఠకుల మనో భావాలకు అనుగుణంగా.... ఓ చక్కని.... పవిత్ర సపరివార సకుటుంబ వారపత్రికను మా పాఠకులకు అందిస్తాం.... ఆ తర్వాత కూడా తెలుగు పత్రికా రంగంలో మరెన్నో వినూత్న ప్రయోగాలు చేసి చూపి మీ దీవెనలు, ఆశీస్సులు, మన్ననలు, ప్రశంసలు తప్పక అందుకుంటాం—

—ఎడిటర్—

ALL LEAGAL AFFAIRS ON CINE GUDHACHARI SHOULD BE FILED AT VIJAYAWADA ONLY

# సోమయాజులుకు సెకండ్ ఫ్యామిలీ!



ఈ మాట మరెవరయినా అంటే.... ....

"ఛీ! వెధవ చచ్చినోడా నీ జిమ్మడిపోను.... ఆయన వయసేమిటి? ఆయన తీరేమిటి? ఆయన హోదా ఏమిటి? నిప్పులాంటి మనిషి ఆయనకూడా మైల అంటకడతావా" అంటూ దుమ్మెత్తి పోస్తారు— విన్నవారెవరయినా....

శ్రీశ్రీశ్రీ సోమయాజులుగారు పెద్దమనిషే. పెద్ద వయసువాడే. పెద్ద పెద్ద హోదాలు వెలగ పెట్టినవాడే కాదనం.... అంత మాత్రాన వ్యసన పరుడు కాదని, కాకూడదనీ ఎక్కడా రాసిలేదే??

సోమయాజులుగారు.... యజ్ఞోపవీతధారులైనప్పటికీ కూడా.... మందు మగాజా కొట్టేస్తారు.

ఈయనకు మందుతోపాటుగా మగువపిచ్చి కూడా వుందనలేంకానీ.... ఈయన మీద.... అచ్చం "శంకరాభరణం"లో మంజుభార్గవిలా ఆరాధన పెంచుకుని.... ఆ ఆరాధనను తెంచుకోలేక.... పండంటి సంసారాన్ని చేతులారా కాలదన్నుకుని పెళ్ళాం పిల్లలున్న ఈ పెద్దమనిషి వెంటపడింది.... "లక్ష్మి" అనే ఓ ఇల్లాలు.

"శంకరాభరణం" చిత్రం విడుదలయిన రోజులనాటి మాట.... కాకినాడ "సూర్యకళా మందిరం"లో శంకర శాస్త్రిగార్కి.... సన్మానం.... ఆ సన్మానంలోనే అయ్యగారి దివ్యమంగళ విగ్రహాన్ని వీక్షించిన "లక్ష్మి" అనే ఆ ముగ్గురు బిడ్డల తల్లి....

"చూపులు కలసిన శుభవేళా" అన్న రీతిలో ప్రవర్తించటం ప్రారంభించింది. ఈ పెద్దమనిషి కూడా "ఇది తప్పమ్మా" అని ఆమెని హెచ్చరించకుండా చూపులు కలిపేశాడు....

అప్పట్లో వైజాగ్‌లో "హుడా - కలెక్టర్"గా ఉంటున్న సోమయాజులుగారి దగ్గరకు.... రాకపోకలు ప్రారంభించిందామె. విషయం తెల్సినవారు ఈమెని మందలించి చూశారుకానీ ప్రయోజనం లేకుండాపోయింది.

ఆ తర్వాత వైజాగ్ నుండి భాగ్యనగరం— రవీంద్ర భారతి డైరక్టర్‌గా ఈయన ట్రాన్స్‌ఫర్ అయ్యాక కొంతకాలం ఆయనగారు వైజాగ్ నుండి హైద్రాబాద్ వెళ్ళేప్పుడు సామర్లకోట స్టేషన్‌లో ఆయన్ని కల్సుకునేది.

ఆ తర్వాత సోమయాజులుగారు.... హైదరాబాద్ నల్లగుంట దగ్గర తిలక్‌నగర్‌లో గవర్నమెంట్ గెస్ట్‌హౌస్‌లో ఉంటుండేవాడు ఒంటరిగా.... ఈయన్ని కలవటానికి.... ఆ ఇల్లాలు.... హైదరాబాదు వచ్చేసేది. వీరి నడుమ ఈ భాగోతం ముదిరి ఎక్కడదాకా వచ్చిందంటే.... లక్ష్మి కోసం ఈయన సపరేట్‌గా ఆనంద్‌నగర్ కాలనీలో కాపురం పెట్టేశాడు. లక్ష్మి తన భర్తను వదిలేసి పిల్లలతో ఈయన దగ్గరకు వచ్చేసింది. నెల నెలా ఈ ప్రైవేట్ కాపురానికి నాలుగయిదు వందలు సర్దేవాడీయన.

ఈ సమయంలోనే సోమయాజులుగార్కి రివర్షన్ రావడం. ఆ తర్వాత 55 సం॥ల రిటైర్మెంట్ గొడవతో ఉద్యోగం ఊడిపోవడం ఈయన అసలు సంసారం వైజాగ్ నుండి హైదరాబాద్ రావడం .... ఈయనకు మందు పిచ్చి పెరిగిపోవటం — తాగుడు ఎక్కువై రోడ్డుమద దొర్లే స్థితి రావటం.... ఈ లక్ష్మిని నమ్మించి హైదరాబాద్ రప్పించిన ఈ దొడ్డ మనిషి.... ఆమె ఆలనా పాలనా సరిగా చూడక పోవటం దాంతో "లక్ష్మి" అయోమయ స్థితిలో పడిపోయి.... బ్రతుకుతెరువు కోసం పొట్ట చేత పట్టుకుని.... వీధిన పడటం జరిగిపోయింది.

ప్రస్తుతం ఈవిడ .... ఏదో పొట్టతిప్పల కోసం చిన్న ఉద్యోగం చేసుకుంటుంది.

"సోమయాజులు .... సెకండ్ ఫ్యామిలీ" అంటే ఛీ! ఛీ! అంటూ మెటికలు విరిచిన పెద్ద మనుషులూ తమరిప్పుడేమంటారు??....

—కోడలులేని అత్త గుణవంతురాలయితే— అల్లుడులేని మామో?? ధనవంతుడవుతాడు.

"ప్రతీఘాత్" చిత్రం హిందీలో సిల్వర్ జూబ్లీ చేసుకోబోతుంది

# మరీ అంత బరి తెగింపా??

దాసరి కెంతుందో పబ్లిసిటీ మేనియా.... దాసరి పద్మకు అంతకు పదింతలు ఉంది. తెలుగు చలనచిత్ర పత్రికారంగాలలో ఉన్న ఓ విశిష్టమైన వ్యక్తికి తాను ఇల్లాలినన్న నిజాన్ని కేవలం ఈ పబ్లిసిటీ మేనియాతో దాసరి పద్మ పలుసార్లు



మరచిపోయి ప్రవర్తించిన సందర్భాలెన్నో ఉన్నాయ్....

పదివేలు ఖరీదుచేసే పట్టుచీరె కట్టుకుని.... లక్షల విలువచేసే జ్యూయలరీ మెడనిండా దిగేసుకుని— పుష్పక విమానం లాంటి కారులోంచి దిగినంత మాత్రాన తనకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని ... దాసరి పద్మేకాదు ఎవరనుకున్నా అది పొరపాటే....

సభ్యతా, సంస్కారం, ఎదుటివార్ని గౌరవించే నేర్పరితనం — ఎదుటివారి నుండి గౌరవం పొందే తెలివితేటలు ఉంటేనే మరింత గుర్తింపు. ఈ సొదంతా ఎందుకు చెప్తున్నామంటే....

మొన్న మద్రాస్ ఎ. వి. యం స్టూడియోలో నటి రాధిక తమ్ముడు రాధారవి - బర్త్ డే ఫంక్షన్ ఘనంగానే జరిగింది. ఈ ఫంక్షన్‌కు అతిధిగా హాజరయిన దాసరి పద్మ— మగవారితో భుజాల మీద చేతులువేసి మరీ .... ఎదుటివారికి ఎబ్బెట్టు కల్గించే రీతిలో ప్రవర్తించిన తీరుచూసి .... ఆ ఫంక్షన్‌కు విచ్చేసిన అతిధులు ఎందరో అసహ్యించుకున్నారు....

ఓ పెద్ద డైరక్టర్, ఓ పత్రికాధిపతి భార్య అయినప్పుడు ఎంత డిగ్నిఫయిడ్‌గా ఉండాలి ?? ఫంక్షన్‌లో సోషల్‌గా మూవ్ అవటం తప్పనం కానీ మరీ ఎదుటివారు అసహ్యించునేంతగా బరి తెగించకూడదు ??

కోడిమాంసం తిన్నాం కదాని .... కోడీకలు పట్టుకు తిరుగుతారా ఎవరయినా ???

# వరల్డ్ రికార్డు

మొగుడ్ని కాదని .... మాజీ మొగుడుతో రంకు నెరిపిన రంకులాడి .... దర్శకుడు- జుట్టు పోలిగాడు రాజేందర్ భార్య "ఉష"....

ప్రస్తుతం.... రాజేందర్‌కు విడాకులిచ్చి మరో పెళ్ళి చేసుకునేందుకు సర్వ సన్నద్ధంగా ఉంది....!! గంటసేపు ఈ మెంటల్‌గాడితో గడిపితేనే ఎదుటివారికి మెంటల్ వచ్చేస్తుంది— అలాంటిది ఈ మహాతల్లి ఇంతకాలం ఈయనతో కాపురం చేసిందంటే — చేయగల్గిందంటే .... నిజంగా ఈ విషయం గిన్నీస్ బుక్‌లో వరల్డ్ రికార్డ్సులో నిక్షిప్తం చేయతగినదే.



—వర్షంలో మొక్కలకు నీళ్ళు పోసేవాడ్ని ● ఎర్రగడ్డ ఎంత త్వరగా తీసుకెళితే అంత మంచిది.

# బ్లూఫిలింస్ చిత్రవిచిత్రాలు

"బ్లూ ఫిలింస్"....అనేమాట మీరు పలుసార్లు విని ఉండవచ్చు — కానీ "బ్లూ ఫిలింస్"ను గురించిన ఈ విచిత్రాల గురించి మాత్రం మీ రెప్పుడూ విని ఉండరనే మా నమ్మకం....

ప్రపంచంలో .... తొలి "బ్లూఫిలిం ఇన్స్టిట్యూట్ వాషింగ్‌టన్‌లో ప్రారంభించబడింది. ఈ ఇన్స్టిట్యూట్‌లో చేరే యువతీ యువకులు.... మంచి పర్సనాలిటీతోపాటు అందచందాలు కూడా కలిగి ఉండాలన్నది ప్రత్యేక నిబంధన. బ్లూ ఫిలింస్‌లో డైరక్షన్ కోర్సులు కూడా ఫిలిం యాక్టింగ్ ఇన్స్టిట్యూట్‌లలాగా ఆరంభించబడ్డా యక్కడ.

ప్రస్తుతానికి ప్రపంచంలో అధిక సంఖ్యలో బ్లూ ఫిలింస్ నిర్మించిన దేశంగా .... అమెరికా గుర్తింపు పొందింది. అత్యధిక బ్లూ ఫిలింస్‌లో నటించిన హాలివుడ్ తార పేరు— "బింద్రాకాథే"

ప్రస్తుతం అమెరికాలో.... "బామోగ్యూనే" అనే 70 ఏళ్ళ జర్మన్ వయోవృద్ధుడు—20 ఏళ్ళ పడుచుపిల్లతో చేసిన శృంగార క్రీడల బ్లూ ఫిలిం .... విపరీతంగా అమ్ముడుపోవటమేకాక మంచి పాపులారిటీని సంపాదించుకుంది.

స్త్రీలతో జంతువులు రతి జరిపినట్లు మనం అప్పుడప్పుడూ అడపాదడపా వింటుంటాం. కానీ 2 దశాబ్దాలకు పూర్వమే 1968లో "జింబో" అనే ఓ ట్రెయిన్డ్ డాగ్‌చేత .... స్త్రీతో సంభోగం చేయించి— ఈ కార్యక్రమాన్నంతా చక్కగా బ్లూ ఫిలిం నిర్మించారు.

త్రీడీలు, స్టీరియోఫోనిక్‌లలాంటి స్పెషల్ ఎఫెక్ట్స్ బ్లూ ఫిలింస్‌కు కూడా ఉన్నాయనటానికి నిదర్శనం— 1985లో బ్రిటన్‌లో తొలిసారిగా తయారయిన త్రీడీ బ్లూ ఫిలిం ...త్రీడీ ఎఫెక్ట్స్‌లో బ్లూ ఫిలిం చూడటం ఏమంత ఆసక్తికరంగా లేదని ప్రేక్షకులు భావించటంతో ఆ తర్వాత.... త్రీడీలో బ్లూ ఫిలింస్ నిర్మాణం జరగలేదు.

ప్రస్తుతానికి ప్రపంచంలో రికార్డు స్థాయిలో అతి పొడవైన బ్లూ ఫిలిం లండన్‌లో 1986లో నిర్మించబడింది. ఈ ఫిలిం.... 8 గంటలపాటు ఏకబిగిన రన్ అవుతుందట. ఈ రికార్డును గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో ఎక్కించవచ్చేమో ??

పాశ్చాత్య దేశాలు....ఎంతగా సెక్స్ విశృంఖలతలో మగ్గిపోతున్నాయో చెప్పటానికి నిదర్శనంగా — లండన్‌లో 500 మంది యువతీ యువకులతో .... ప్రారంభించబడిన "బ్లూ ఫిలింస్ ఫాన్స్ అసోసియేషన్"ను చెప్పుకోవచ్చు.



ప్రస్తుతం .... మార్కెట్‌లో ఉన్న బ్లూ ఫిలింస్‌లో— ఆస్ట్రేలియాకు చెందిన "బూటో" అనే 13 ఏండ్ల బాలుడిపైన ఓ యువతితో ఇతగాడి కామక్రీడల్ని చిత్రీకరించిన బ్లూ ఫిలిం కేసెట్ — ఈరోజు సూపర్ ఎట్రాక్టివ్‌గా ఉందన్న ఖ్యాతిని మార్కెట్‌లో పొందగల్గింది.

మద్రాస్‌లో మీరెప్పుడయినా వీడియో కేసెట్స్ షాపుకు వెళ్ళారనుకోండి .... మీరు వారికి కొత్తయితే. .... మిమ్మల్ని "సైవమా ?. అసైవమా ??" అని అడుగుతారు. ఈ మాటల కర్థం సైవమా అంటే.... శాఖాహారం. అసైవమా— అంటే మాంసాహారం. మీరు సైవము అంటే సాధారణ కేసెట్లు మాత్రమే మీకు చూపిస్తారు. అసైవము అంటే — బూతు కేసెట్లన్నీ మీ చేతి కిస్తారు.

ఇలా చెప్పుకుంటూ పోతే— ప్రపంచంలో బ్లూ ఫిలింస్‌కు చెందిన మరెన్నో వింతలు విశేషాలున్నాయ్. సమయం, సందర్భం వచ్చినప్పుడు మరోసారి చెప్పుకుందాం. ఇక సెలవా మరి.

—అడిగి పెట్టాలా— పెట్టి అడగాలా ?? ● పెట్టి అడిగితే—"తంటా".... అడిగి పెడితే పోలా....!

నటి శ్రీవిద్య మొగుడు "జార్జి" మరలా పునర్ వివాహం చేసుకో బోతున్నాడు



"అమ్మాయి నెంబరు పాసయినవారి లిస్టులో ఉంటే — అమ్మాయి తప్పిందంటారేమిటండీ మీకేమన్నా మతిపోయిందా...."

ఓసి వెర్రిమొహమా ?? అమ్మాయి తప్పింది పరీక్ష కాదె .... "నెల"

—శ్రీహర్ష—ఏలూరు

# సరిత డబుల్ బెడ్ గేమ్



ప్రతి ఊళ్ళో మనకో చుట్టం ఉన్నాడనుకోండి— ఏ ఊరు వెళ్ళినా ఓ పూట "ఫుడ్"కు బాధుండదు.... అలానే ప్రతి ఊళ్ళో ఓ రంకు మొగుడు కూడా ఉంటే .... ఏ ఊరు వెళ్ళినా "బెడ్"కు బాధుండదు .... ఈ ధర్మసూత్రాన్ని అక్షరాలా పాటిస్తుంది నటి సరిత.

నటి సరిత జీవితంలో టెంపరరీలు కాకుండా పర్మినెంట్ ప్రియుడిగా 7వ స్థానం కన్నడ శ్రీధర్ ఆక్రమిస్తే .... 8వ స్థానం .... యువ హీరో మహేష్ ఆక్రమిస్తాడు.

మహేష్ త్రివేండ్రంలో ఉంటున్నాడు. శ్రీధర్ బెంగుళూరులో ఉంటున్నాడు. సరిత వీరిద్దరితో డబుల్ బెడ్ గేమ్ హాయిగా ఆడేస్తుంది మద్రాస్‌లో టెంపరరీగాళ్ళందర్నీ దాటిచ్చాక....

త్రివేండ్రం— 8వ ప్రియుడికోసం వెళ్ళడం — ఆ తర్వాత.... అక్కడ్నుంచి బెంగుళూరు తన 7వ ప్రియుడికోసం రావటం .... ఎవరికీ ఇబ్బంది లేకుండా తానూ యిబ్బంది పడకుండా ఇరువురు ప్రియులతో హాయిగా డబుల్ బెడ్‌గేం ఆడేస్తుంది— "సరిత ద గ్రేట్."

# తొలి కథానాయకి



వారానికి నాలు సినిమాలు చూసేవాళ్ళు కూడా ఈ ఫొటోలోని స్త్రీమూర్తి ఎవరన్నది గుర్తించడం కష్టం. అప్పట్లో మహారాష్ట్రలో నాటకాలలో వేషాలు వేసే ఈ అమ్మాయిని.... మన దేశ చలనచిత్ర రంగానికి పితామహుడయిన దాదాసాహెబ్ ఫాల్కె.... 1913 లో "భస్మాసుర మోహిని" అనే తన చిత్రంలో హీరోయిన్‌గా పరిచయం చేశారు.

భారతీయ చలనచిత్ర రంగంలో తొలి చిత్ర కథానాయకి.... ఈ అమ్మాయే. ఈ అమ్మాయి పేరు.... "కమలాబాయ్ గోఖలే"

వైజాగ్‌లో ఈమధ్య ఓ బహిరంగసభలో.... మన మూర్ధరాముడు ఓ సొల్లుకూత కూశాడు.

"నేను సినీ పరిశ్రమలో ఉండగా ఏటేటా వచ్చే కోటిన్నర రూపాయల ఆదాయాన్ని కేవలం ప్రజాసేవ చేసేందుకే వదులుకుని ఈ రాజకీయాల్లోకి వచ్చినట్లు".... బహిరంగంగానే తెలియ జేశాడు.

ఈయన చలనచిత్ర రంగంలో.... కొంతకా



# బండరాముడి బిల్డింగ్ బేరం!!

కొన్ని సంవత్సరాలు మినహాయిస్తే.... ఎప్పుడూ సూపర్ హీరోనే.... అలాంటప్పుడు ఈయన చెప్పిన లెక్కప్రకారం ఈయన ఆదాయానికి.... ఇన్‌కంటాక్సు లెక్కకట్టి .... ప్రభుత్వానికి.... ఈ ప్రజా ప్రతినిధిచేత కట్టిస్తే నేనే ప్రభుత్వం ప్రభుత్వమే నేననే.... ఈ దొంగ సన్నాసి ఎంత బకాయి ఉంటాతో మీరే ఆలోచించండి.

ఇవన్నీ లోపాయికారీ విశేషాలు. ఇవిలా వదిలేసినా.... పబ్లిక్‌గా కూడా బూడిద రాముడు టాక్సు బకాయి ఉన్న నిజం జగత్ విదితం. ఇలా తాను పన్నులు చెల్లించని ఈ పాచిరాముడు.... ప్రజల నెత్తిన పలురకాల పేర్లతో పన్నులు రుద్ది ప్రజల్ని ఇక్కట్లపాలు చేస్తున్నాడు. ఈ మధ్య వృత్తి పన్ను.... ఉద్యోగస్తుల నెత్తిన కూడా రుద్ది వారినీ దోచుకుంటున్నాడీ మూర్ఖశిఖామణి.

ఇంతేకాదు.... ఎవరే సహాయం కోరినా.... ప్రజలెంత ఇక్కట్లలో కుమిలిపోతున్నా.... తన దగ్గర బూడిద తప్ప మరేం లేదంటూ.... సొల్లుకూతలు కూసే ఈ పెద్దమనిషి....

విజయవాడ నగరంలోని నడిబొడ్డులో బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ఓ హోటల్ బిల్డింగ్‌ను 80 లక్షలకు కొనటానికి సంకల్పించి — కొంత అడ్వాన్స్ కూడా ఇచ్చాడు.

ప్రజలడిగితే బూడిద తప్ప తన దగ్గరేం లేదనే ఈ పెద్దమనిషికి .... ఇన్ని లక్షలెక్కడ్నుంచి వొచ్చాయన్న యదార్థాన్ని - ఇతగాడికి ఇతగాడి పార్టీకి ఓట్లేసి ఇతగాడ్ని గద్దె నెక్కించిన ప్రజలు.... కాలరు పట్టుకు నిలదీసి ఎందుకడగరో మా కర్థమైచావదు.... ఆ చైతన్యం ప్రజలలో వచ్చిన రోజునే .... ప్రజా నాయకులు ప్రజా బంధులమంటూ చెప్పుకుంటూ ప్రజలపాలిట రాబందులుగా మారకుండా వుంటారు.... నాయకులు వినాయకుల్లా ప్రజల్ని పీడించి దోచుకున్న ధనంతో బొజ్జలు పెంచుకోకుండా ఉంటారు....

అగండాగండి సార్ !! ఈ గొడవ ఇంతటితో అయిపోలేదు....మన ప్రతినిధులు ఈ విషయంలో మరికొంత విచిత్రమైన సమాచారాన్ని అందించారు.

ఈ బిల్డింగ్‌కు కొంత మొత్తాన్ని క్యాష్ రూపంలో అడ్వాన్స్‌గా ఇచ్చి .... మిగిలిన మొత్తానికి .... తన కొడుకు బొర్ర బాలయ్య కాల్షీట్సు తీసుకోమ్మన్నాడు— యన్. టి. ఆర్.

ఇందుకు.... ఈ బిల్డింగ్ యజమానులు అంగీకారం తెలియచేయక పోవటంతో— ఈ బేరం బెడిసి కొట్టింది....

ఇంతకీ ఈ బిల్డింగెవరికనుకుంటున్నారు ??? తన మూడవ ముద్దుల అల్లుడికట. కట్టిన కుటీరాలు చాల్లేదు కాబోలు .... ఆక్రమించుకున్న ఆశ్రమాలతో తృప్తి తీరలేదేమో ??

— ఎత్తి చూసేది....? ● "ఆకాశం" (తల ఎత్తాలిగాదుతి)

**చేతిలో ధనం నిండుగా ఉంటే నేను చిత్ర నిర్మాణం ఎందుకు చేస్తాను.... లంజల కంపెనీ నడిపేవాడ్ని ఈమధ్య ఓ ప్రెస్‌మీట్‌లో అన్నాడు నిర్మాత కె. రాఘవ—**

# షూటింగుల్లో షూటింగ్...

"పెళ్ళి సంబరాలు" చిత్రం కోసం అవుట్ డోర్ షూటింగ్‌కు అనంతపురం వెళ్ళిన.... కీ॥ శే॥ కె. వి. చలం కూతురు—దేవి. వేషాలు లేక వ్యభిచారాన్నే వృత్తిగా ఎంచుకున్న తార—చందన....

అనంతపురంలో షూటింగ్ జరిగినంతకాలం .... పగలంతా సినిమా షూటింగుల్లో పాల్గొంటూ రేత్రిళ్ళ.... మరోరకం షూటింగులతో ముచ్చట తీర్చుకుని .... చీకేసిన మునగకాడల్లా తయారై మద్రాస్ వచ్చినట్లు.... మన ప్రతినిధి తెలియ చేస్తున్నారు.

వీరిరువురిలో "చందన" అయితే .... మరీ బరితెగించి.... సినీ తారలంటే పరమ కుళ్ళ ముండలంటూ చూచేవారు భ్రమించేలా ప్రవర్తించినట్లు "పెళ్ళి సంబరాలు" చిత్రం యూనిట్ అందచేసిన భోగట్టా.

"వందిస్తానంటే వంగుంటా— పడిస్తానంటే పండుకుంటాననే" ఈ సుందరాంగి-కృష్ణంరాజుని హీరోగా పెట్టి "తిరిగొచ్చిన సీత" అనే సినిమా తీస్తానంటూ కన్పించినవారితోనల్లా వాగుతుంటే — ఆశ్చర్యపోవటం యూనిట్ వంతయింది.

ఈమధ్య ఈ చిత్రం తాలూకు షూటింగ్ నంద్యాల పరిసర ప్రాంతాలలో కూడా జరిగినట్లు భోగట్టా.... ఇక్కడా ఈ ఇరువురు తారలూ ఇదే వరస.



బయటి కాతాలతోనే.... దేవీ, చందన నలిమతమై పోతుంటే.... ఈ చిత్ర దర్శక నిర్మాతలు... చొంగ కార్చుకుంటూ తాము క్యూలో నిలబడటం చూస్తే....

నైతిక విలువలు లేని .... వ్యక్తులు చిత్ర రంగంలో దర్శకులుగానూ, నిర్మాతలుగానూ చెలామణీ అవుతూ "కళ"ను ఎలా "కళంకం" చేస్తున్నారో మీకే అర్ధమవుతుంది. ●

## ఇది మీకు తెలుసా?

* ప్రపంచంలో తొలి సినిమాహాలు....1895 లో అమెరికాలోని జార్జియా స్టేట్‌లో నిర్మించబడింది....ఈ థియేటర్ పేరు.... "అట్లాంటా షో"
* నటి రాధిక.... ప్యూర్ వెజిటేరియన్.
* ప్రపంచంలో మిక్కిలి అతిపెద్ద సినిమాహాలు .... న్యూయార్కులోని "రేడియో సిటీ మ్యూజిక్ హాల్". ఈ థియేటర్ నిర్మాణం 1932 లో జరిగింది. ఈ థియేటర్‌లో 5945 మంది ప్రేక్షకులు ఒకేసారి కూర్చుని— సినిమా చూసేందుకు అనువయిన సదుపాయాలున్నాయి.
* ప్రస్తుతం— రాజకీయాలకు దూరమైపోయి మరలా చలనచిత్ర రంగంలో ఒకటి వెంట ఒకటి చిత్రాలు సైన్ చేస్తున్న అమితాబచ్చన్.... ఒక చిత్రంలో నటించినందుకు ఈరోజు 75 లక్షలు తీసుకుంటున్నాడు.

**—విజయశాంతికి వంకాయలంటే ఇష్టమట.... మరి శ్రీదేవికో ● "పొరకాయ"లంటే ఇష్టం.... ఇంతకీ మీది బెండకాయా—వంకాయా—పొరకాయా**

వెధవరాలు పాత్రను ధరించాలన్నా, వేశ్యపాత్ర ధరించాలన్నా.... మాధవికి అసలు ఇష్టముండదు.

# కారుగొడవలో కమల్‌హాసన్ కథకళి



లక్కీలు.... అన్‌లక్కీలు సామాన్యులకే కాదు.... సినీతారలకు కూడా ఉంటాయి అనటానికి ఓ చక్కని నిదర్శనంగా — కమల్‌కు కలిసొచ్చిన లక్కీ కారుని .... (టి. యం. డబ్ల్యు. 7)ని చెప్పుకోవచ్చు.

ఈ ఫియట్ కారు కొన్న తర్వాత కమల్‌కు బాగా కల్సొచ్చింది. ఈ కారుని అప్పట్లో వాణీగణపతి ఎక్కువగా ఉపయోగించేది. వాణీ.... కమల్ కు దూరమయ్యాక.... ఈ కారు కమల్‌తోనే ఉండి పోయింది....

కేవలం తన ఇంట్లో కమల్‌కు చెందిన ఫర్నిచర్ ఉందని .... మనుషుల్ని పంపి మరీ ఎత్తుకెళ్ళి పోయిన కమల్‌కు—వాణీ గణపతి ఈ కారు ద్వారా బాగా బుద్ధి చెప్పింది. ఈ కారు వాణీ పేరుమీదనే కొన్నాడు— కమల్. అది గుర్తుకు వచ్చి.... సారికకు ఫోన్ చేసి.... ఫియట్ కావాలని అడిగింది వాణీ....సారిక బ్లంట్ గా రెఫ్యూజ్ చేయటంతో....

సుహాసిని సాయంతో ఆ కారు డూప్లికేట్ తాళాలు తీసుకుని.... కమల్ ఇంట్లో ఉన్న కారు తీసుకెళ్ళిపోయింది— వాణీగణపతి....

ఇది తెల్సుకున్న కమల్ .... ఆగ్రహంతో కాసేపు కథాకళి చేసి.... పోలీసులకు తన కారు దొంగిలించబడినట్లు— అది తన భార్యే దొంగిలించినట్లు కంప్లయింట్ ఇచ్చాడు.

తీరా పోలీసులు రంగప్రవేశం చేస్తే.... ఆ కారుకు చెందిన డాక్యుమెంట్సన్నీ తన పేరు మీదనే ఉన్నట్లు వాణీ పోలీసులకు .... డాక్యుమెంట్స్ చూపించటంతో వారు తోక ముడిచారు. కానీ కమల్‌కు మాత్రం తన లక్కీకారు పోవటంతో ఆగ్రహం తగ్గలేదు.

ఈ సమయంలో....వీరి నడుమ కోపతాపాలు చెలరేగకుండా చారుహాసన్ తనకు తానుగా కల్పించుకుని— ఆ కారుని వాణీకే ఇప్పించి ఈ రగడ సర్దుబాటు చేశాడు....

"టిట్ ఫర్ టేట్" అన్నట్లు తన ఇంట్లోంచి .... ఫర్నిచర్ తీసుకెళ్ళిపోయిన కమల్‌కు— వాణీ బాగా బుద్ధి చెప్పింది....

త్వరలో వాణీగణపతి — ఓ పంజాబీని వివాహమాడి జీవితంలో మరో మారు స్థిరపడేందుకు సిద్ధమవుతుంది. ●




—"ఇంటర్"లో మీదే "కోర్సు"—? ● అది గుర్తులేదుగానీ "ఇంటర్ కోర్సు"లో మాత్రం నాది "ఊపే" కోర్సు....!

చిరంజీవికి వేల సంఖ్యలో అభిమానులు ఆంధ్రాలోనే కాదు.... కర్ణాటకలో కూడా ఉన్నారట

# సుజాతాస్ నైట్స్

ఈమధ్య.... నటి శ్రీదేవి గతంలో ఆమె మళయాళంలో అర్ధనగ్నంగా నటించిన చిత్రాన్ని "నషిలీజవానీ" పేరుతో హిందీలోకి రీటేక్ చేయపోతే ఎంత గొడవయిందో మా పాఠకులకు బాగా తెల్సు....ఇలానే.... నటి సుజాత గతంలో ఎప్పుడో.... హాఫ్ నిక్కర్‌తోటి. అర్ధనగ్నంగా తొడలు చూపిస్తూ శృంగార నృత్యాలు చేసిన మళయాళ చిత్రాన్ని....

ఓ డిస్ట్రిబ్యూటర్ కొని దాని పేరును .... "సుజాతాస్ నైట్స్"గా మార్చి తమిళంలో రిలీజ్ చేసేందుకు సిద్ధమయిన సమయంలో— ఈ విషయం కాస్తా .... సుజాత మొగుడు జయకర్ చెవికి చేరింది.

మొదట ఆ చిత్రం రిలీజ్ కాకుండా కోర్టు స్టే ద్వారా అడ్డుపడిన జయకర్ ఆ తర్వాత .... ఆ చిత్రంకు అయిన ఖర్చెంతో తానే స్వయంగా చెల్లించి ఆ డిస్ట్రిబ్యూటర్ దగ్గరనుండి.... ఈ చిత్రానికి సంబంధించిన నెగటివ్ రైట్స్ కూడా కొనేశాడు.

వీధికెక్కి, తైతక్కలాడి .... సంపాదించుకు రావే అంటూ నిత్యం పెళ్ళాంతో పోరుపడే ఈ



పెద్దమనిషి....తన భార్య ఇమేజ్ దెబ్బతినకుండా — ఈ చిత్రం విషయంలో ప్రవర్తించిన తీరు మాత్రం ప్రశంశనీయం.... ఏమంటారు ??

# రాధిక గలీజు నృత్యం



ఇటీవల సుహాసిని బర్త్‌డే ఫంక్షనకు హాజరయిన సినీ ప్రముఖులంతా— తలలు తీసుకెళ్ళి తమ కాళ్ళ సందున దూర్చుకునేంత పని జరిగింది దీనికి కారణం సుహాసిని కాదు....

అదే ఫంక్షన్‌కు హాజరయిన "రాధిక" మగవారితోపాటు పోటీగా మందు పుచ్చుకున్న రాధిక.... ఈ ఫంక్షన్‌లో వంటిమీద బట్టలు జారిపోతున్నా పట్టించుకోకుండా మందు బిర్రులో .... డ్యాన్స్ పేరుతో వేసిన కుప్పిగంతులు.... చేసిన వెలికిచేష్టలూ చూసి....

అదే ఫంక్షన్‌కు హాజరయిన. సినీ ప్రముఖు లంతా సిగ్గుతో దించేసుకున్నారు.... "తలలు". ఇలాంటి వీధి రకాలు.... రేపు పెళ్ళి చేసుకుంటే మాత్రం— మొగుడితో సక్రమంగా కాపురం చేస్తారని నమ్మకమేముంది ?? చేసుకున్న మొగుడితో ఎంతకాలం కల్సి ఉందిగనుక ???

ఈ గలీజు తారలే.... నేటి యువతరానికి ఆరాధ్య దేవతలు.... "హతోస్మి"



# సినీ వ్యామోహ పీడితులు

సినిమా పిచ్చితో పరితపించే నేటి యువతరాన్ని దోచుకోవటానికి మరో అకాడమీ.... మద్రాస్ నగరంలో వెలసింది. ఆ అకాడమీ పేరు "అభినయ ఆర్టిస్టు అకాడమీ" ఆంధ్ర జ్యోతిలో. జ్యోతిచిత్రలో .... ఈ అకాడమీ వారిచ్చిన చేటంత అడ్వర్ టైజ్ మెంట్లు చూసి....

ఇప్పుడే పుట్టిన ఈ అకాడమీ .... అక్కడి కేదో గొప్ప ఘనకార్యాలు ఒరగపెట్టినట్లు సినీ ప్రముఖులు .... ఈ అకాడమీ పట్ల "కాంప్లిమెంట్స్" పేరుతో కూసిన సొల్లుకూతలు చూసి....

ఈ అకాడమీలో చేరితే భావి తెలుగు చలనచిత్ర రంగంలో భారీ హీరో హీరోయిన్లు తామే అయిపోవచ్చని తలంచి ఇప్పటికే ఎందరో అమాయకంగా అకాడమీకి దరఖాస్తులు పెట్టడం — దరఖాస్తు అందుకున్న మరుక్షణం ఈ సంస్థ వారు.... రూపాయలు ఇరవై అయిదు యం.వో ద్వారాగానీ డీడీ ద్వారా గాని తమకు పంపమని .... ఇలా ఇరవై అయిదు రూపాయలు పంపితే అందుకున్న మరుక్షణం అప్లికేషన్ ఫారం పంపుతామని జవాబు వ్రాయటం.... ఆ జవాబు చూసి ఉబ్బితబ్బిబ్బైపోయిన యువతీ యువకులు.... 25 రూపాయలు పంపటం ఇప్పటికి జరిగిపోయే ఉంటుంది.

ఈ అకాడమీ గురించి సర్వే చేయటంలో కొంత జాప్యం జరిగిన కారణంగా .... ఈ వ్యాసాన్ని కాస్త ఆలశ్యంగా ప్రచురిస్తున్నందుకు .... తొలుత మా ప్రియపాఠకుల్ని క్షమించమని కోరుకుంటున్నాం.

ఈ అకాడమీకి చైర్మన్ ... "పారిపోయిన ఖైదీలు" లాంటి పరమ చెత్త చిత్రాన్ని నూతన కళాకారులతో నిర్మించి.... ఆ చిత్రం ద్వారా.... స్మిత అంగాంగాలనూ సెల్యూలాయిడ్ పై మలచి .... తద్వారా యువతరాన్ని వెర్రెక్కిస్తే చిత్రం సక్సెస్ అవుతుందని.... కాసుల వర్షం కురుస్తుందని.... భ్రమపడి .... చివరకు చిత్రం దారుణంగా చీదేస్తే చిప్ప చేతికొచ్చి .... చిత్ర పరిశ్రమలో చెల్లని కాసీగా మిగిలిపోయిన.... "వల్లభనేని జనార్థన్" అనే పెద్దమనిషి

మద్రాసు మహానగరంలో....సినిమా పిచ్చితో వచ్చి.... అవకాశాలు రాక. అవకాశాలు లేక వేలాదిమంది యువతీయువకులు అతి హేయమైన జీవితాన్ని గడుపుతుంటే .... నడయాడే జీవశ్చవాలలా బ్రతుకుతుంటే.... ఈ పిచ్చివెధవ.... సంఖ్యను మరింత పెంచటానికితప్ప.... ఈ అకాడమీ ఎందుకు స్థాపించాడో ఎవరికీ అంతుపట్టదు.

"ఏదో తెలిసినవాడు.... పరిశ్రమతో పరిచయమున్నవాడు — ఏదో అకాడమీ పెట్టుకుంటా


వాంటున్నాడు గనుక — మా కాంప్లిమెంట్స్ ఇవ్వాం" అన్నారు. ఈయనసైడులో సంతకాలు చేసిన కొందరు సినీ ప్రముఖులు.... మన ప్రతినిధితో.

కేవలం — 850 రూపాయల ఖర్చుతోనే ప్రతి సభ్యుడికీ ఓ వీడియో కేసెట్ తయారు చేయిస్తారట.... ఓ కలర్ ఫొటో ఆల్బం కూడా తయారు చేయించి ఇస్తారట .... (ఈ రెండూ రెండు చేతుల్లో పుచ్చుకుని చదువూ సంధ్యా పనీ పాటా మాని మద్రాస్ చుట్టూ తిరగమని కాబోలు).... ఇంతేకాదు— సభ్యుడు నివసించే చోటుకే వెళ్ళి నెలరోజులపాటు శిక్షణ ఇస్తారట (ఇదెవరి ఖర్చుతోనో)....

నమ్మశక్యమైన మాటలా ఇవి. ఒక వీడియో క్యాసెట్ ఖరీదు ఎంత?? ఒక ఫొటో ఆల్బం ఖరీదు ఎంత?? ఒక్కొక్క సభ్యుడు నివసించే

# ల్ని దోచుకోవటానికే..!

ఈ




చోటుకే వెళ్ళి శిక్షణ ఇవ్వడమంటే.... ఓ వేయి మంది సభ్యులు చేరితే.... ఆ వేయిమందికీ ఈ సంస్థ తరుపున వెయ్యిమంది వెళ్ళి శిక్షణ ఇస్తారా?? లేక జనార్ధన్‌గారే వెయ్యి నెలలు ఒక్కొక్క నెలా ఒక్కొక్క సభ్యుని దగ్గరకు వెళ్ళి శిక్షణ ఇస్తాడా??

ఇదంతా కేవలం — 850 రూపాయలతో అయ్యే పనేనా?? అసలు ఆలోచించే జ్ఞానమంటూ ఉన్నవారెవరూ ఇటువంటి గొంపిలోకి దిగరు.... దిగినా పోయిన పాతిక రూపాయలతోనే సరిపెట్టుకుంటారు తప్ప వేలకువేలు తగలేసుకోరు.

శిక్షణ ఇచ్చిన తర్వాత సభ్యుడు చెల్లించిన రుసుముకు ప్రతిఫలంగా.... ఓ సంవత్సరంపాటు అతడికి సినీ అవకాశాలు కల్పించటానికి ప్రయత్నిస్తారట....??

ఎలా?? ఆ సభ్యుడ్ని వెంట పెట్టుకుని.... అతడి ఖర్చులతోటే మద్రాసులోని ప్రొడక్షన్ ఆఫీసులూ స్టూడియోలు తిప్పుతారా?? లేక గొర్రెలమందలా ఈ సభ్యులందర్నీ ఓ లారీలో ఎక్కించుకు వెళ్ళి మద్రాసంతా తిప్పుతారా??

నేటి యువతలోని సినీ వ్యామోహాన్ని పసికట్టి దారుణంగా దోచుకో ప్రయత్నించే ఇలాంటి బాస్టర్డ్సుకు మేం కాదు.... మా పాఠకులే బుద్ధి చెప్పాలి....

ఈ బిచ్చాలు ఎందరి కొంపలు ఆర్పటానికి ఈ అకాడమీ స్థాపించారో — మేంగా చెప్పే కంటే మీకు మీరుగా గ్రహించి .... ఈ చిత్త కార్తె సన్నాసుల్ని చిత్తుచిత్తుగా విమర్శిస్తూ ఉత్తరాలు వ్రాయండి. అప్పుడయినా బుద్ధొస్తుంది వీళ్ళకి.

మేకతోలు కప్పుకుని.... సదుద్దేశ్యంతోనే ఈ అకాడమీ ప్రారంభించాం అంటూ కూసినంత మాత్రాన... వీరిలోని స్వార్థాన్ని గుర్తించలేక పోవటానికి ప్రజలంత అమాయకులేం గాదు?? ఇలాంటి బోగస్ సినీ సంస్థల గుండెల్లో సింహస్వప్నంగా మెలిగి నేటి యువతరాన్ని— వీరి బారినుండి కాపాడటానికి మేమెప్పుడూ సిద్ధమే. వీరి బతుకులు బట్టబయలు చేయటానికి మా కలమెప్పుడూ సర్వసన్నద్ధమే.

హిందీ నటి షబానా అజ్మీ.... దర్శకురాలు కాబోతుంది.

# చెప్పేవి నీతులు—చేసేవి బూతులు...!



సినీ తారలు చెప్పే మాటలకు చేసే పనులకు .... ఏమాత్రం సంబంధం ఉండదనటానికి గొప్ప నిదర్శనం.... ఇదుగో ఈ చిత్రంలో కన్పిస్తున్న నటీమణి రమ్యక్రిష్ణనే....

కేవలం వేషాలకోసం — అర్ధనగ్నంగా నటించేందుకు నేను సిద్ధంగా లేనంటూ నిర్మాతల ముందు గీరపోయే ఈ నటీమణి.... తొడలంతా చూపిస్తూ ఎలా నటిస్తుందో చూడండి—

చెప్పేవి శ్రీరంగనీతులు.... దూరేవి దొమ్మరి గుడిసెలు... ఇదీ తారల నైజం.... పతివ్రతల్లా కబుర్లు పక్కాటోకుల్లా చేష్టలు.

మన తెలుగు చిత్రాలలో యువ హీరోల సరసన విరివిగా నటిస్తున్న ఈ తార తొడలు మాత్రమేకాదు కాసు చూపిస్తే చాలు.... తన కాపు కనపడేలా నటించమన్నా నటించటానికి సిద్ధపడుతుందన్నది— మా పరిశోధనలో తేలిన అంశం.

## వెర్రి వెయ్యి రకాలు

వెర్రి వెయ్యి రకాలు ... ఎవడి పిచ్చి వాడికి ఆనందం — అన్నట్లుంది .... మద్రాసులోని రజనీకాంత్ అభిమానుల ప్రవర్తన.

పురశువాకంలోని.... "అభిరామి" థియేటర్‌లో ఇటీవల విడుదలయిన రజనీకాంత్ పిక్చర్‌కు వెంచేసిన అభిమానులు .... తమ అభిమాన హీరో తెరమీద కన్పించగానే.... కట్టలు కట్టలు లాటరీ టిక్కెట్లు హాలంతా విరజిమ్మారట....

ఈ లాటరీ టిక్కెట్లకోసం .... ప్రేక్షకుల కుమ్ములాట.... దీంతో థియేటర్ యాజమాన్యాల గంగవెర్రులెత్తిపోయి గందరగోళం చేశారుగానీ .... అభిమానులతో మాత్రం గొడవ పెట్టుకోలేదు— పెట్టుకుంటే థియేటర్ షెషలు మారిపోతాయన్న నిజం వారికి తెల్సుగనుక.

ఈ అభిమానుల ప్రవర్తనను "పిచ్చి" అంటారో "వెర్రి" అంటారో అది మీకే వదిలేశాం.

## నటి తులసికి తమ్ముడే బ్రోకర్!

బయట బ్రోకర్లను పెట్టుకుంటే.... అనవసరంగా వారికి కమీషన్లు ఇవ్వాల్సొస్తుందనుకుందో ఏమో.... తులసి ఏకంగా తనకు.... రాత్రిఖాతాలు మంచివి చూసిపెట్టేందుకు సొంత తమ్ముడ్నే బ్రోకర్‌గా ఏర్పాటు చేసుకుంది.



అతగాడు కూడా వళ్ళొంచి పనిచేసే రకమే. అక్కకు మంచి బేరాలు సంపాదించిపెట్టడం కోసం ఈ కుర్రవాడు పడే తపన చూస్తే ముచ్చటేస్తుంది.

తామెలాగూ చెడిపోందే తారలు కాలేరు.... ఈ చెడును తమకే పరిమితం చేసుకోవచ్చుగా? ఇలా తనవారిని కూడా చెడగొట్టడం ఎందుకో?? ఏం తులసీ ఏమంటావ్ ???



వెంకాయమ్మగారు:- విన్నావుటే సుబ్బమ్మొదినా మొన్న కాశీ వెళ్ళినప్పుడు ఆపక్కింటి శాంతమ్మొదిన పిల్లలెక్కువయ్యారని వండంటి పిల్లాడ్ని వదిలేసి వచ్చింది.... అవ్వ!!

సుబ్బమ్మ:- మరి నువ్వేం వదిలొచ్చేశావొదినా!!

వెంకాయమ్మ:- పేగుతెంచుకు పుట్టిన బిడ్డల్ని ఎవరయినా వదులుకుంటారా ?? నేనుమాత్రం శుభ్రంగా మా ఆయన్ని వదిలేసొచ్చా!

## [illegible]

విజయశాంతితో ఎంత రాసుకు పూసుకు దొర్లినా బొర్రబాలయ్యచేత అమితంగా ఆరాధించబడే అమ్మాయి మరొకత్తి ఉంది....


అది మరెవరో కాదు.... కాలాసోనా అర్చన. అర్చన బాలూ మహేంద్ర చేతుల్లో ఇరుక్కునేంత వరకూ.... అర్చన కొంపకు బాలయ్య రాకపోకలు అమితంగానే ఉండేవి.

"నటుప్పలోనే నాట్యం ఉంది .... అర్చన కళ్ళల్లో ఏదో మత్తు ఉంది .... శృంగారంలో మగవాణ్ణి రంజింప చేయటం అర్చనకు తెల్సినంతగా మరో సినీతారకు తెలియదనటం అతిశయోక్తి కాదు" అని బాలయ్య అంటుండేవాడని.... అర్చన అనుయాయుల ద్వారా తెలుస్తుంది. గంటల తరబడి వీరిరువురూ ఇప్పటికీ....



ఫోనులో కమ్మగా మాట్లాడుకుంటారట. బాలూ మహేంద్ర డేగచూపుల నుండి తప్పించుకుని.... బాలయ్య వడిలో వాలాలని తపించే అర్చన ఆశలు తీరేవేనా ??

—ఆడది.... "పోరా పోకిరీ .... అంటే పొమ్మనేనా ?? ● నో నో!! రారమ్మని.... "ఆడవారి మాటలకు అర్థాలు వేరులే"






పుట్టెడు అప్పులున్నా.... చీకూ చింతా లేకుండా ఎలా ఉండగల్గుతున్నావురా.... అప్పులోళ్ళవరూ నిన్ను ఇబ్బంది పెట్టరా....!!

మొన్నటిదాకా పెట్టేవారు.. ఈ మధ్య కరాటే ప్రాక్టీస్ చేస్తున్నాగా.... మన జోలికి రావటమే మానేశారు....

సినీతారలు .... ఎప్పుడు వివాహాలు చేసుకుంటారో ఎప్పుడు విడాకులు తీసుకుంటారో ఊహించడం మహా కష్టం. నిన్నటిదాకా కన్నెగానే సినీ పరిశ్రమకు పరిచయమయిన నటి బబిత ...మొన్న 28/9/87న

పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళడంతో.... వివాహిత అని తేలిపోయింది. బబిత తండ్రి.... సినీ స్టంట్ మాస్టర్.... పేరు- జస్టిన్.... తల్లిపేరు- లక్ష్మి.

వీరిరువురినీ వ్యతిరేకించి.... శ్రీధరన్ అనే ఓ మళయాళ నిర్మాతను రహస్యంగా వివాహం చేసుకుని— అతగాడ్ని తన ఇంట్లోనే ఉంచేసుకుని.... మూడో కంటివాడికి తెలియకుండా రహస్యంగా కాపురం చేసుకుంటూ....

బయటకు మాత్రం.... నేను కన్యని. నాకింకా పెళ్ళి కాలేదని చెపుతూ.... సినీ ప్రపంచం యావత్తునూ నమ్మించిన వగలాడి ఈ సెక్స్‌బాంబ్ బబిత....

28/9/87న మద్రాస్ విరగంబాకం పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి.... "మా నాన్న అమ్మల మనోభీష్టానికి వ్యతిరేకంగా నేను శ్రీధరన్ అనే వ్యక్తిని పెళ్ళి చేసుకున్నాను.... అతడ్ని మా నాన్న నా కళ్ళ ఎదుటే కొట్టి హింసిస్తే సహించలేక కంప్లయింట్ యివ్వటానికి వచ్చానంటూ.... తండ్రిమీద పోలీస్ కంప్లయింట్ ఇచ్చింది— బబిత.

"వాడొట్టి మాయగాడు .... ఒకటిన్నర సంవత్సరాల నుండి పనీపాటా లేకుండా మా ఇంట్లోనే పడిఉంటూ నా కూతుర్ని వలలో వేసుకుని అది సంపాదించిందంతా జులాయిగా ఖర్చుపెట్టిందిగాక.... మా ఆయన అదేమిటనీ అడిగారని ఆయనమీదనే తిరగబడ్డాడు" — అంటూ వాపోతుంది.... ఈ విషయమై ప్రశ్నించినపుడు- బబిత తల్లి "లక్ష్మి".

"బర్రె చస్తేకానీ పాడి బయటపడదు" అన్నట్లు ఇలాంటి గొడవలు వస్తేనే తారల రహస్యాలు బయటకు వస్తాయ్.... ఒకపక్క మొగుడితో కాపురం చేస్తూనే సినీ పరిశ్రమనంతా తాను కన్యనంటూ నమ్మించిన.... బబిత ఎంత మాయలాడో ఆలోచించండి ??

## కలల్లో కథానాయిక

ఏ సినిమాతారన్నా మీకు ఎప్పుడన్నా కలలోకి వచ్చిందా ?? వస్తే ఆ "కల" కథాకమామీషు ఏమిటి ?? మీ రచన క్లుప్తంగా సరదాగా ఉండాలి.... మీ రచనకు తోడుగా మీ పాస్‌పోర్ట్ సైజు ఫొటో జతచేసి పంపితే మరీమంచిది. ప్రతిపక్షం.... ఓ ఉత్తమ చిలిపిరచనకు - 15 రూపాయల పారితోషికం ఉంటుంది.

నటి పరిత నటించి సంపాదించేదానికంటే ... డబ్బింగ్ చెప్పటం ద్వారానే అధికంగా సంపాదిస్తుంది.

## వంశీ గూట్లోకి మళ్ళీ దూరిన భానుప్రియ

కేవలం "లేడీస్ టైలర్" చిత్రంలో .... తనకు పాత్ర యివ్వకుండా — అర్చనవైపు తన చూపు కేంద్రీకరించిన కారణంగా .... రెచ్చిపోయి తన ప్రియుడు దర్శకుడు వంశీతో గొడవ పెట్టుకుని .... వంశీకి దూరంగా ఉంటున్న భానుప్రియ ....



గతాన్ని మరచిపోయి .... వంశీతో చేతులు కలిపేసింది. గతంలో వీరిమధ్య ఉన్న అనుబంధం చూసి ఏకంగా పెళ్ళి చేసుకుంటారేమో వీరిద్దరూ అనుకునేవారు.


మళ్ళీ కలిసిన ఈ జంట .... ఇది నిజం చేసినా ఆశ్చర్యపోనవసరంలేదు. బరితెగించి గతంలోలా బజార్న పడలేదుగానీ మరలా ఇద్దరూ సీక్రెట్‌గా కలుసుకుంటున్నట్లు — మన ప్రతినిధులు తెలియచేస్తున్నారు.



నిర్మాత :- మా చిత్రంలో .... ఒక్క రేప్ సీనూ లేదు .... ఒక్క సెక్స్ సీనూ లేదు .... మీరెందుకు మా చిత్రానికి "ఎ" సర్టిఫికెట్ ఇచ్చారో నా కర్థం కావడంలేదు.

సెన్సార్ ఆఫీసర్ :- హీరో హీరోయిన్‌లని అప్పుడే పుట్టిన బిడ్డని .... బట్టలు లేకుండా నేకెడ్‌గా చూపించారుగా — అందుకే "ఎ" సర్టిఫికెట్ ఇచ్చాం.

కె. వి. విఠల్ — విజయవాడ





## రమేష్ సామ్రాట్ విజయవంత మవదు!



చెముడుకాళ్ళ పెద్దయ్య రమేష్ నటించిన భారీ వర్ణచిత్రం .... "సామ్రాట్" .... ఊహించినంత గొప్పగా ఏమీ లేదనీ .... పద్మాలయావారి ప్రతిష్టనీ, ఆర్థిక పరిస్థితినీ మరో మెట్టు దిగజార్చటానికే తప్ప ఈ చిత్రం మరెందుకూ ఉపయోగపడదన్నది ... మాయానగరంలో విరివిగా వినిపిస్తున్న "వ్యాఖ్య".

"సామ్రాట్" విజయం సాధించకపోతే నష్టపోయేది పద్మాలయ మాత్రమే కాదు .... ఇప్పటికే రమేష్‌తో చిత్రాలను ప్రారంభించి సగం పూర్తి చేసుకున్న నిర్మాతలు కూడా ఆర్థిక సంక్షోభంలో పడటం ఖాయం.

—నాదీ—నీది—ఏకమయినాది ...? ● నీ పిండాకూడు .... నువ్వూ నేనూ రాసుకుంటే! ఏం ఉపయోగం

వీవీ గూఢచారి

# భాగ్యనగరం




# ఓబాడ్కావ్ చరిత్ర!

మీదగ్గరేమయినా పరమ చెత్త పాత చిత్రాలున్నాయా ?? అవి టీవీలో బ్రాడ్‌కాష్ట్ చేయాలనుకుంటున్నారా ?? అయితే వెంటనే హైదరాబాద్ టీవీ స్టేషన్‌కు ప్రోగ్రాం ప్రొడ్యూసర్ అయిన బిట్టతల ఒక్క చౌదరిని కలవండి.

మీ చిత్రం కానీ, సీరియల్ కానీ టీ.వీలో బ్రాడ్‌కాస్ట్ చేసినందుకు మీకు లభించే సొమ్ములో ఫిఫ్టీ పర్సెంటో, ఫార్టీ పర్సెంటో ఈ చౌదరికి ఇస్తానని ప్రామిస్ చెయ్యండి చాలు .... ఎంత చెత్త సినిమా అయినా, ఎంత చెత్త సీరియల్ అయినా అది మన టీవీలో బ్రాడ్‌కాస్ట్ అయిపోతుంది. మీ ప్రోగ్రాం స్పాన్సర్ చేసేందుకు ఎవర్నీ మీరు వెతుక్కునే పనేలేదు .... అన్నీ అతడే చూసుకుంటాడు — కాకపోతే అందులో కూడా కాసింత కమీషన్ అతగాడి మొహాన కొడితే చాలు.

చౌదరి అనబడే.... ఈ పెద్దమనిషి .... వీలైనా మద్రాస్ వెళుతుంటాడు .... అక్కడ ప్రొడక్షన్ ఆఫీసుల చుట్టూ తిరిగి ఎక్కడెక్కడ పరమ పాత చెత్త చిత్రాలు ఉన్నాయో వెదుకుతుంటాడు. వారితో పర్సంటేజ్ బేరం కుదిరితే చాలు.... అదెంత నాసి చిత్రమైనా — పరమ చెత్త చిత్రమైనా....శిథిలావస్థలో ఉన్న సినిమా అయినా.... చచ్చినట్లు తెలుగు ప్రేక్షకులు చూచి తీరవలసిందే....!!

ఇలాంటి బాపతు సినిమాలే - ఇటీవల టీవీలో బ్రాడ్‌కాస్ట్ అయిన బాలరాజు, దేవీశ్రీదేవి, రంగేళీరాజా, ఏడడుగుల బంధం, అదుగో అల్లదుగో ఇత్యాది చిత్రాలు.

టీ.వీ ప్రేక్షకుల సహనాన్ని దారుణంగా దోచుకునే రీతిలో తయారయిన ఓ పరమ చెత్త సూత్తి సీరియల్‌ను ఈ చౌదరి పుణ్యమాంటూ.... తెలుగు ప్రేక్షకులు త్వరలో చూడబోతున్నారు....

ఈ టీవీ సీరియల్ పేరు.... "మీరూ ఆలోచించండి". దీని నిర్మాత దర్శకుడు తాతినేని ప్రకాశరావు. ఈ సీరియల్‌ని బజాజ్‌వారు స్పాన్సర్ చేస్తామంటూ ముందుకొచ్చి కూడా టర్మ్స్ కుదరక జారుకున్నారు.

ఈ సీరియల్‌కు అక్కినేని వ్యాఖ్యాత .... దాసరి పాటలు — రమేష్‌నాయుడు సంగీతం— సి.ఎస్.రావు రచన. ఇక కథాంశానికొస్తే మూడు తరాల కథ ఇది. నక్సలిజం, భూసంస్కరణలు, వరకట్న హత్యలు, త్రాగుడు వలన కలిగే నష్టాలు .... ఒకటేమిటి అంతా కలగాపులగం.

ఈ సీరియల్‌ను ఏదో విధంగా బేరంపెట్టి— ఎవరికయినా అమ్మించేసి కమీషన్ పైసలు తన జేబులో వేసుకోవాలన్నది— "చౌదరి" ప్లాన్.

ఇక ఈ చౌదరిగారు.... సిగరెట్ తన డబ్బులతో కానకపోతే ఏ సిగరెట్టయినా కాలుస్తారు— మందయినా అంతే. తాగుడుకి పగలూరేయన్న భేదంలేదు....

ఈ చౌదరి.... ఇలాంటి దౌర్భాగ్యపు సంపాదనతో ఆర్జించిన.... ఆస్తిపాస్తుల వివరాలు.... త్వరలో....?!?

## మీకు తెలుసా ?

ఐదు దశాబ్దాలకు పూర్వం.... 1934లోనే.... బొంబాయికి చెందిన ఫిల్మ్ సిటీ స్టూడియోవారు .... ఒక చిత్రాన్ని తమ స్టూడియోలో నిర్మించుకునేందుకుగాను.... నిర్మాతల దగ్గర 15 వేలు తీసుకునేవారు.

"గౌతమి" చిత్రం ద్వారా .... తనకు అవార్డు వస్తుందని...., వాహాటంగానే చెబుతుంది — సుహాసిని.

# చింపాంజీతో దెబ్బతిన్న చిత్రనిర్మాణ సంకల్పం

చిత్ర నిర్మాణం విషయంలో పాపం శ్రీదేవికి "ఆదిలోనే హంసపాదు" అన్నట్లు చింపాంజీ చావుదెబ్బ తీశాడు .... పేచీ పేరుతో.

తీరా కొన్నివేల అడుగుల చిత్రం తయారయ్యాక కథ బాగోలేదంటూ పేచీకి దిగటంతో ప్రప్రథమంగా శ్రీదేవి ప్రారంభించిన సినిమా ఆగిపోయింది.... ఈ చిత్ర దర్శకుడు కోదండ రామిరెడ్డి కూడా ఈ సమస్యకో పరిష్కారం చూపలేకపోయాడు.



ఈమధ్య "నగీనా" చిత్రం రైట్సు కొన్న శ్రీదేవి — ఈ చిత్రాన్ని దక్షిణాది భాషల్లో నిర్మించే ప్రయత్నాలు చేసింది కానీ చిత్ర నిర్మాణానికి శ్రీదేవి తల్లిదండ్రులు సుముఖంగా లేరు. అందునా చింపాంజీ దెబ్బ — గూబ వాచిపోయేలా తగిలింది గనుక ఇప్పట్లో శ్రీదేవి చిత్రనిర్మాణం జోలి పోకనే చెప్పాలి.

అథవా శ్రీదేవి పోయినా — తల్లిదండ్రులు ఊరుకోరు.

# విదేశీ విచిత్రం!


మన తారలు.... కొన్ని దశాబ్దాలపాటు నటీనటులుగా రాణించినా కోట్లు కూడబెట్టడమనేది రేర్‌గా జరిగే విషయం.

ఇక టీవీ సీరియల్స్‌లో నటించే నటీనటులయితే ఓ లక్ష సంపాదించాలంటే భారత దేశంలో డెఫినిట్‌గా ఓ సంవత్సర కాలం పడుతుంది.



మన పరిస్థితి....

అమెరికాకు చెందిన "బిల్ కాస్‌బి" అనే ఓ నటుడు కేవలం రెండు సంవత్సరాల కాలం టీవీ సీరియల్స్‌లో నటించి ఆర్జించిందెంతో మీరు ఊహించగలరా ?? ఊహించలేరు .... మన రూపాయల్లో చెప్పాలంటే 110 కోట్ల రూపాయలు .... మన రాజకీయ నాయకులకన్నా .... అమెరికాలో టీవీస్టార్ లే బెటర్. ఏమంటారు?



తెలుగులో ఎన్నో చిత్రాలలో నటించిన నటి భానుప్రియకు ఈనాటికీ తెలుగు చక్కగా చదవటంరాదు.

# పిచ్చి తుగ్లక్ ఫిలిం నిర్మాతల



"మాయదారి రాముడు" మన ముఖ్యమంత్రి అయిన రోజున అమితంగా హర్షించింది.... చిత్ర పరిశ్రమే. తమలోని ఒక వ్యక్తి రాష్ట్రాధినేత అయ్యాడు గనుక.... సినీ పరిశ్రమకు అతగాడు ఎంతో సేవ చేస్తాడనే ఊహించారు.... ఆ ఊహలు ఈరోజు తల్లక్రిందులయ్యేసరికి సినీ ప్రముఖులు తలలు పట్టుకుంటున్నారు....

రాష్ట్ర ప్రభుత్వం — సినీ ఔట్ డోర్ షూటింగ్‌లమీద ఈమధ్య ప్రత్యేక ఆంక్షలు విధించింది. ఈమధ్యనే తెలుగు సినీ నిర్మాతలందరికీ .... డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ .నుండి .... ఔట్ డోర్ షూటింగ్‌లు.... పార్కుల్లో గానీ, వీధుల్లో గానీ, పబ్లిక్ బిల్డింగ్స్‌లోగానీ ఎక్కడయినా జరుపుకోవాలంటే ఓ వారం ముందుగానే ఈ డిపార్ట్‌మెంట్ వారికి తెలియపరచి పర్మిషన్ పొందాలన్న సర్క్యులర్ అందింది.

పర్మిషన్ పొందేందుకు అప్లికేషన్‌లో.... ఈ దిగువ వివరాలన్నీ తెలియచేయాలట నిర్మాత. ప్రొడక్షన్ కంపెనీల పేర్లు.... నిర్మాత అనుభవం.... ఆ సినీ కధలోని సారాంశం. టెక్నిషియన్లు, నటీనటుల పేర్లు, షూటింగ్ షెడ్యూల్ పూర్తి వివరాలు. ఏఏ సీన్స్ షూట్ చేయదల్చుకున్నారు. ఆ సీన్స్‌లో నటీనటుల డైలాగ్స్. సాంగ్స్ పూర్తి వివరాలు. ప్రతి షాట్‌కూ అవసరమయ్యే సమయం. మొత్తం షూటింగ్ అయిపోవటానికి ఎంత సమయం కావాలి....

ఇత్యాది వివరాలన్నీ తెలియచేస్తూ.... ఓ అర్జీ పెట్టుకుని— అనుమతి పొందాకనే నిర్మాతలు ఔట్ డోర్ షూటింగులు జరుపుకోవాలి.

ఈ నియమ నిబంధనలు చూసి ... ప్రముఖ నిర్మాతల దర్శకుల మతులు మంగళగిరి కొండెక్కాయి. తెలుగు చలనచిత్ర రంగాన్ని తమిళనాడు నుండి, తెలుగు గడ్డమీదకు తరలిస్తానంటూ కొరుకూతలు కూసిన యన్‌టీఆర్ దీనికి బాధ్యుడని తెల్సాక .... వీరికి మతులు నిజంగానే

చెడిపోయాయ్.

మూర్ఖరాముడు ఇటువంటి చర్య తీసుకోవటానికి ముఖ్య కారణం — పెన్నటి ప్రజా ప్రతినిధి షూటింగ్ సందర్భంగా అయిన గొడవే.

# పాలనలో అగచాట్లు —..

ప్రభుత్వం నుండి తమకు అందిన ఈ సర్క్యులర్ విషయంలో వ్యాఖ్యానిస్తూ — కృష్ణ సోదరుడు — హనుమంతరావు —

"ప్రభుత్వం నిర్మాతలపై విధించిన ఈ ఆంక్షల కారణంగా .... తెలుగు గడ్డపై తెలుగు చలన చిత్ర నిర్మాణం — పూర్తిగా ఆగిపోతుంది" అన్నాడు.

"ఒక చిత్రం ఔట్‌డోర్‌కు వచ్చినపుడు.... ఖచ్చితంగా ఈ సమయంలో తమ షూటింగ్ పూర్తవుతుందని నిర్మాతలు ముందుగానే ఎలా తెలియచేయగలరు ? ఒకో దర్శకుడి చిత్రీకరణ ఒకో రకంగా ఉంటుంది. పిక్చరైజేషన్ సమయంలోనే కొందరు దర్శకులు .... కొన్ని సీన్స్. కొంత స్క్రిప్ట్ కూడా మార్చివేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయ్ .... మరలాంటప్పుడు — ఓ వారం ముందుగానే ఏఏ సీన్స్ చిత్రీకరించబోతున్నామో ఏఏ డైలాగులు వాడబోతున్నామో — తెలియచేయటం ఎట్లా ?? ఓ వారం ముందుగానే.... మేం చిత్రీకరించబోయే సీన్స్. స్క్రిప్ట్. ప్రభుత్వానికి తెలియచేస్తే.... ప్రభుత్వోద్యోగులను సామదానభేద దండోపాయాలతో వశపరచుకుని — ఆ స్క్రిప్ట్. ఆ సీన్స్. ఇతర నిర్మాతలు సంగ్రహిస్తేనో" అంటూ ఈ ప్రభుత్వ చర్యను దర్శకుడు "విక్టరీ మధుసూధనరావు" తీవ్రంగా దుయ్యబట్టారు.



యమభటులు:- స్వామీ!! ఆ రిటైరయిన గుమస్తా పరంధామయ్య కోసం.... ఇల్లువాకిళ్ళు. పుట్టలూ. గుట్టలూ అన్నీ గాలించా ఎక్కడా దొరకలేదు....

యముడు:- ప్రావిడెంట్ ఫండాఫీసు దగ్గర్లో.... క్యూలో నించోనో... చెట్టుక్రిందకూర్చు నిశనక్కాయలు తింటూనో ఉంటాడు పోయి వెతడిపోండి.

"నటీ నటులు టెక్నీషియన్స్ ఆగమనం. వాతావరణం, షూటింగ్‌కు పనికివచ్చే పరికరాలు దొరికే అవకాశం. మరెన్నో అంశాలమీద ముఖ్యంగా ఆధారపడి ఉండే షూటింగ్ షెడ్యూల్‌ను.... ఓ వారం ముందుగానే తెలియచేసేదెలా ?? తీరా పర్మిషన్ తీసుకున్నాక వాతావరణం అనుకూలించకపోతేనో ?? మరోసారి వారం ముందుగానే పర్మిషన్ తీసుకునేందుకు నిర్మాత వారం రోజులు ఆగగలడా ?? అందుకు — తారల కాల్షీట్సు అనుకూలిస్తాయా ?? ఇవన్నీ ఆలోచించకుండా ప్రభుత్వం — నిర్మాతలకు ఇలా సర్క్యులర్ పంపటం శోచనీయం" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు ప్రముఖ నిర్మాత— డి. రామానాయుడు.

తుగ్లక్ రాముడు చేసిన తుగ్లక్ పని ఇది అనటానికి మరో చక్కని నిదర్శనం ఏమిటంటే— ఈ పర్మిషన్‌కోసం— ఎవరికి దరఖాస్తు పెట్టాలి — ఈ పర్మిషన్ ఎవరినుండి పొందాలి అన్న వివరాలు ఈ సర్క్యులర్‌లో లేకపోవటం....

ఎలుక కోసం— కొంపకు చిచ్చుపెట్టుకున్న మతిభ్రష్టుడులా — యన్. టి. ఆర్. ఇలా పిచ్చి తుగ్లక్‌లా ప్రవర్తించి — అభాసుపాలు కాకుండా ఉండాలని కోరుకుందాం—!!

రజనీకాంత్ నటిస్తున్న "గోల్డెన్ గోల్డు" అనే ఆంగ్ల చిత్రం పేరును "బ్లడ్ స్టోన్"గా మార్చారు.

# జ్యోతిష్కుల చేతుల్లో సిల్క్ స్మిత

కానీకి కాలెత్తే స్థితినుండి.... కార్లూ, మేడలూ స్థితికి ఎదిగిన కర్రిపిల్ల సిల్క్ స్మిత తన కెరీర్ ను తానే చేతులారా నాశనం చేసుకుందనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

కేవలం "అహం" కారణంగానే.... స్మిత కెరీర్ దెబ్బతింది... స్మిత అంటే ఒకనాడు ఎగబడిన నిర్మాతలు.... "ఛీ ! అదా.... దాని ఊసే



మాకొద్దు" అనే స్థితికి వచ్చారంటే కారణం.... స్మితే.

ఏ అహంతో అయితే తన కెరీర్ ను నాశనం చేసుకుందో .... ఆ అహంతోనే .... నేను మాత్రం చిత్ర నిర్మాణం చేయలేనా అనుకుని నిర్మాతగా మారి ఆర్థికంగా పతనమయిపోయింది స్మిత.

ఈ స్థితిలో తనకు మరలా మహర్దశ భవిష్యత్ లో రానున్నదా అని తెల్సుకునేందుకు.... జ్యోతిష్ పండితుల నాశ్రయించింది. వాళ్ళు ఇప్పట్లో పెళ్ళి చేసుకోవద్దన్నారు .... పెళ్ళికి వాయిదా వేసింది. "బ్రహ్మ నీ రాత తారుమారు" సినిమా పేరు మారిస్తే.... ఆ చిత్రానికి పట్టిన పీడ వదిలిపోతుందన్నారు.... అలానే ఆ చిత్రం పేరు "ప్రేమించి చూడు"గా మార్చేసింది. తంత్రాలన్నారు .... యంత్రాలన్నారు .... అన్నీ చేసింది....

అంతా అయ్యాక .... ఈ చిత్రం బేలన్స్ వర్క్ కోసం ... బిజీ హీరో రాజేంద్రప్రసాద్ ను కాంటాక్ట్ చేస్తే.... ఇప్పటికే ఓ ముప్ఫయ్ మంది నిర్మాతలకు డేట్స్ ఇచ్చేసి ఉన్న రాజేంద్రప్రసాద్ ఇప్పట్లో నావల్ల కాదంటూ చేతులెత్తేశాడు....

దీంతో మతి చెడిపోయిన సిల్క్ మరోసారి జ్యోతిష్ పండితుల దగ్గరకు పరుగెత్తబోతుంది .... దీని తలరాత ఇలా తగలబడితే వాళ్ళు మాత్రం ఏం చేస్తారు పాపం ???




"ఏమండోయ్....ఎంత చెప్పినా వినకుండా పిల్లలు సినిమాకి వెళ్ళారు" అప్పుడే ఇంటికి వచ్చిన అధికారపార్టీ మంత్రి గారితో అంది ఆయన సతీమణి....

"మరి వాళ్ళకి డబ్బులెక్కడివి ?? నువ్విచ్చావా ??"

"లేదు....!"

"అయితే వాళ్ళకేదో విదేశీ నిధులు అందుతున్నాయన్నమాట" .... అనాలోచితంగా అన్నాడు ఆ మంత్రి వరేణ్యుడు.



ప్రస్తుతం వాణీగణపతి.... నటి సుహాసినికి డ్రెస్ డిజైనర్‌గా ఉంటుంది.



# వైజయంతిమాల ఉద్యమం!

చిత్రరంగంలో తాను నూతనంగా ప్రవేశించిన సమయంలో .... అంగా నృత్యాలు చేసిన .... వైజయంతిమాల....

వేషాలకోసం చిల్లర పాట్లెన్నో పడి .... ఎందరో హీరోలతో ఆకాలంలో విచ్చలవిడిగా బొర్లిన నటి, వైజయంతిమాల....

పెళ్ళయిన మగవాడితో.... సరసాలు నెరపి .... అతని తొలిభార్యకు అతనిచేత విడాకు లిప్పించి... ఆ స్థానంలో తాను చూరిన మహా పతివ్రత — వైజయంతిమాల....

రాజకీయంగా తనకెలాంటి ఇంపార్టెన్స్ లేక పోయేసరికి ప్రస్తుతం, తనకో గుర్తింపు తెచ్చు కునేందుకు.... స్త్రీని పరమ అసభ్యంగా చిత్రించే .... ఆంగ్ల చిత్రాలు మన దేశంలో విడుదలై — యువతను తప్పుదారి పట్టిస్తున్నాయన్న అంశంపై ఓ ఉద్యమం లేవదీస్తుందట.

"వృద్ధ నారీ పతివ్రత" అన్నట్లు ఎలాగూ రాజకీయజీవితం డల్‌గా ఉంది గనుక .... ప్రజల్లో పలుకుబడి సంపాదించుకోవటానికి ఈవిడ పన్నిన పన్నాగమే ఇది తప్ప.... యువతరంపై ప్రేమతోనూ కాదు .... ఆంగ్ల చిత్రాలంటే అసహ్యతతోనూ కాదు.... ●



భార్య భర్తతో....

మీరెన్నన్నా చెప్పండి.... మీ అమ్మగారు.... అంత పెద్ద ఆపరేషన్ జరిగాక కూడా బతికి బయటపడిరావటంతో నాకు దేవుడిమీద పూర్తిగా నమ్మకం పోయిందండీ. ●




షావుకారి జానకి ఇంట్లో.... వంటమనిషి ఉండదు.... ఈమె మనమళ్ళంతా అమెరికాలో సెటిల్ అయిపోయారు.... లంకంత కొంపలోనూ ఈమె ఒక్కర్తే ఉంటుంది. తన వంట తానే చేసుకుంటుందీమె.


అంతేకాదు ఈవిడకో ప్రత్యేకమైన హాబీ ఉంది.... అదేమిటంటే ... ప్రతిరోజూ ఏదో ఓరకం సరికొత్త టిఫిన్ తయారుచేయటం. ఈ కారణంగా ఎక్కువ సమయం వంటింట్లోనే గడిపేసే జానకి టి.వి, వీడియో డెక్‌లాంటి వినోద వస్తువుల్ని కూడా వంటింట్లోనే ఏర్పాటు చేసుకుంది.

ఈమధ్య ఈమె ఇంట్లో షూటింగ్ జరుగుతుంటే వెళ్ళిన మన ప్రతినిధి కనిపెట్టిన విశేషాలే — ఇవి. ●

చాలా కాలంగా రచనా వ్యాసాంగానికి దూరంగా **ఉంటున్న** — నటుడు రచయిత గొల్లపూడి మారుతీరావు .... **మహారాజశ్రీ జేబుదొంగ** చిత్రానికి కథను సమకూర్చారు.

వాడెవడైనాగానీ.... కనిపిస్తే మాత్రం కాల్చి పారేయాలన్నంత కసిగా ఉంది అనూరాధకి. సినీ తారల జీవితాలెలాంటివో తెలిశాక .... అందునా అర్ధనగ్న నృత్యాలు చేసే తనలాంటి తారల జీవితాలు ఎంత అధ్వాన్నంగా ఉంటాయో తెల్సుకున్నాక....

లక్షలు లక్షలు తమ దగ్గర మూల్గుతున్నా తమలాంటివారిని .... చేసుకునేందుకు ఏ మగాడు మాత్రం ముందుకొస్తాడు.??




# అనూరాధను బ్లాక్‌మెయిల్ చేస్తున్న బాస్టర్డ్ ఎవరు?....

ఈ మాట అనూరాధే కాదు.... **గతంలో** — నటి విజయశాంతి కూడా అంది .... "మమ్మ మమ్మగా ప్రేమించే మగాడు మాకు దొరకటం కష్టం — కేవలం మా వెనుకనున్న ధనాన్ని ప్రేమించేవారే మా మెడలో తాళి కట్టేందుకు సిద్ధపడతారు" అని.

అనూరాధకు.... ఈ మధ్యనే ఓ ఇండస్ట్రియలిస్ట్‌తో వయసుకు పెద్దవాడే అయినా అనూరాధ అంగీకరించటంతో మేరేజ్ సెటిల్ అయింది.... ఈ వెదవ పని ఏ బాస్టర్డ్ చేశాడో తెలీదుగానీ అనూరాధ గతంలో నటించిన బ్లూ ఫిలింస్ నెగటివ్‌లు ప్రింట్స్ వేసి ఆ ప్రింట్స్ .... పెళ్ళికొడుక్కి పంపాడు..., తన కాబోయే అర్ధాంగిని .... అంత పచ్చిగా పరాయి మగాడితో చూశాక ఏవగించుకున్న ఆ వ్యక్తి- అనూరాధని పెండ్లాడటానికి నిరాకరించాడు.

ఈ అవమానాన్ని భరించలేక .... ఆత్మహత్యకు కూడా పాల్పడబోయింది అనూరాధ.... సినీ తారల జీవితాలలో అసాధ్యం అనుకునే "కల్యాణ వేడుక" అనూరాధ జీవితంలో సుసాధ్యం కాబోతుంటే ఏ తొట్టివెధవకు కన్నుకుట్టిందో కాని.... నిజంగా ఈ విషయం విన్నాక వాడ్ని నిలువునా షూట్ చేయాలనే అనిపిస్తుంది....

నూరు అబద్దాలతో ఓ పెళ్ళి చేయమన్నారు కానీ.... ఓ చేదు నిజంతో ఓ పెళ్ళి చెడదొబ్బమని ఏ పెద్దలూ చెప్పలేదే??? ఇంతకీ ఇంత పని చేసింది— తన మాజీ ప్రియుడు సుబ్బారావే అయ్యుండవచ్చన్న అనుమానం అనూరాధకు లేకపోలేదు గానీ.... తగిన ఋజువులే దొరకక నోరు మూసుకు పూరుకుంది. ●



1948 నుండి 1985 వరకూ గాయని లతామంగేష్కర్ 20 భాషల్లో 30 వేల పాటలు పాడింది.

## చంద్రమోహన్

డబ్బు— తిండి.... ఈ రెండు విషయాలలో మాత్రం .... మరీ కక్కుర్తిగా ప్రవర్తించి చూచేవారి మతులు పోగొడతాడు.... చిట్టిపొట్టి చంద్రమోహన్....



తిండి విషయంలో మన చికెన్ బిర్యానీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.... ఇక డబ్బు విషయానికొస్తే.... సిటీబస్సులో ప్రయాణించేంతటి పిసినారి.... చంద్రమోహన్.

ఈయనగారు.... "రాజేంద్రప్రసాద్‌తో కల్సి నటిస్తే.... ఆ క్రెడిటంతా అతనే కొట్టేస్తున్నాడు — శ్రమేమో నాది— క్రెడిట్ అంతా అతనికి పోతుంది— ఇకపై చచ్చినా అతగాడితో కల్సి నటించను" అంటూ ఇటీవల తెగ సొంగ కార్చుకున్నాడు.

పోనీ తన మాటమీదయినా తాను నిలబడ గలిగాడా అంటే అదీలేదు.... అసలే "కక్కుర్తి వెధవ".... మాటమీదెందుకు నిలబడతాడు....???

వరుసగా రాజేంద్రప్రసాద్‌తో కల్సి చిత్రం వెంట చిత్రం బుక్ అవుతూనే ఉన్నాడు. దటీజ్ చికెన్ బిర్యానీ చంద్రమోహన్....!!




## కాబోయే హీరో సుబ్బరామిరెడ్డి



అరవై ఏళ్ళొచ్చినా .... గ్లామర్ హీరోగా గంతులేస్తున్న ఎవర్‌గ్రీన్ హీరో అక్కినేనిని చూసి ఈర్ష్యపడ్డాడో ఏమో తెలీదుగానీ....

ఇటీవల హైదరాబాద్‌లో త్యాగరాయ గాన సభలో జరిగిన అభినందనా అవార్డ్స్ ఫంక్షన్‌లో .... టి. సుబ్బరామిరెడ్డి — అక్కినేని ఇంకా ఎవర్‌గ్రీన్ హీరోగా భాసిల్లడంలో మర్మమేమిటో అగమ్యగోచరంగా ఉందంటూ సభాముఖంగా వ్యాఖ్యానిస్తే....


ఇందుకు జవాబుగా అక్కినేని.... "సుబ్బరామిరెడ్డి కూడా ఏదో ఒకరోజు హఠాత్తుగా హీరో అయిపోయినా మీరు ఆశ్చర్యపడవనవసరం లేదు" అంటూ సభకు తెలియచేశారు.

నటించాలన్న కోరిక సుబ్బరామిరెడ్డిలో ఉంటే.... త్వరలో తాను నిర్మించబోయే తన స్వంత చిత్రాలలో.... డి. రామానాయుడులాగా ఈయన కూడా చిన్నాచితుకూ పాత్రలు వేసినా మనం ఆశ్చర్యపోనవసరంలేదు. లేదూ ఏకంగా ఓ మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రనే ధరించినా మనం కంగారు పడనవసరంలేదు.

—జ్యోతిలక్ష్మి....?? ● టాటీబోర్ ఇంజన్ మీకెందుకు పహిళయో?



సినీ గూఢచారి
బాండ్ 007
బ్లో-అప్
సంపుటి:1 , సంచిక:2



కామెడీ చిత్రాల దర్శకుడు రేలంగి నరసింహారావు ..."సంసారం" అనే ఓ చక్కని ఫ్యామిలీ సెంటిమెంటల్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు

# ఈ తారకధ గుండెలు తొలిచే వ్యధ!.....

చిత్ర పరిశ్రమలో.... నటీమణులు అంటే .... వేళ్ళమీద లెక్కించదగిన హీరోయిన్లు మాత్రమే కాదు. చిన్నచిన్న పాత్రలలో తెరపై అలా ఒక్క క్షణం కన్పించి ఇలా మాయమై పోయే నటీమణులు .... మద్రాసు మాయా నగరంలో వేల సంఖ్యలో ఉన్నారు. అలాంటి వారిలో ఒక్కర్తె.... నటి "యామిని"

నిండా మూడు పదులు నిండని ఈ చెల్లి జీవితం — "సినిమా" అనే విషవలయంలో చిక్కుకుని ఎంతగా చిన్నాభిన్నమై పోయిందో మీరే గమనించండి.

అందరు తారల్లా యామిని కూడా వేషాల కోసం పడరాని పాట్లు పడింది. ఎందరి కాళ్ళో పట్టుకుంది. అడిగినవారందరికీ వళ్ళప్పగించింది .... ఏదో ఓ పూటకింత కూటికి సరిపోయే వేషాలే తప్ప....ఈ అమ్మాయి ఏ చిత్రంలోనూ — చెప్పుకోతగినంత పెద్ద వేషాలు సాధించ లేదు.

ఒకసారి.... ఈరోజు తాను పరిశ్రమలో ఓ పెద్ద ప్రొడ్యూసర్‌నంటూ కాలరెగరేసే నిర్మాత .... ఈ అమ్మాయికి తన చిత్రంలో వేష మిస్తానని నమ్మించి "సాతునూర్ డామ్‌గెస్ట్‌హౌస్"కు తీసుకెళ్ళాడు....

"ఆరోజు నా అనుభవం.... ఈ జీవితంలో మరిచిపోలేను" అంటుంది యామిని. తీసుకు వెళ్ళిన నిర్మాతతో కల్సి.... తాము వెళ్ళేప్పటికే గెస్ట్‌హౌస్‌లో వెయిట్ చేస్తున్న మరో అయిదుగురు మగవారు.... 24 గంటలసేపు నా శరీరంతో ఆటలాడుకున్నారు.... ఒకరి తర్వాత మరొకరు .... తాగిన నిషాలో .... కొరుకుతూ గిచ్చుతూ— రక్కుతూ.... నా శరీరాన్ని కుళ్ళ పొడిచి నన్ను జీవచ్ఛవంగా మార్చారంటే నమ్మండి....

బాధను.... పంటిబిగువున ఓర్చుకోవటం తప్ప .... నా అనేవారు లేని ఆ స్థలంలో ఎదురు తిరిగినా, కేకలేసినా నన్నాదుకునే నాథుడే లేడు. ఒక్క ముక్కలో చెప్పాలంటే మాకంటే వేశ్యలే నయం....



డబ్బిచ్చి తమను కొంతకాలం కొనుక్కున్న విటుడెప్పుడూ హద్దు మీరనీయరు .... తమ చెప్పుచేతల్లో ఉంచుకునేందుకే ప్రయత్నిస్తారు.... అతడు హద్దుమీరి ప్రవర్తిస్తే— మెడబట్టి బయటకు గెంటేస్తారు .... మా కంతటి అదృష్టం కూడా లేదు....

ఏదో ఆశతో... ఈ భ్రష్టులుచేసే నికృష్టపు పనులన్నీ మవునంగా సహించాల్సిందే.... నన్ను గెస్ట్‌హౌస్‌కు తీసుకొచ్చిన తెలుగు నిర్మాత నా పేరు "కాంతి"గా మార్చి .... "రేపటి తరానికి నువ్వే మరో విజయకాంతి" వంటూ నాలుగు

మాటలు తప్ప — తాను నిర్మించిన ఓ రెండు చిత్రాలలో రెండు నిముషాలపాటు తెరపై కన్పించే పాత్రలు రెండంటే రెండే ఇచ్చాడు.

ఆ తర్వాత కూడా.... ఎందరో నిర్మాతలు, దర్శకులు, ప్రొడక్షన్ మేనేజర్సు, కెమేరా మెన్‌లు, నన్ను నమ్మించి నా మానంతో ఆట లాడుకున్నారేకానీ.... ఏ చచ్చినోడూ— నన్ను సరిగ్గా ఎంకరేజ్ చేయలేదు.

ఇలాంటి సమయంలో— నా అన్నవారికి, నా కన్నవారికి దూరంగా వచ్చిన నేను.... మద్రాసులో ఓ మారుమూల ఒంటరిగా గడుపుతూ.... పొట్ట నింపుకోవడం కోసం ఎన్నో తిప్పలు పడటం ఆరంభించాను.

ఓరోజు నేను ఉండే ఇంటి యజమానురాలు ....తన కొడుకును వివాహం చేసుకుని—తనకు కోడలుగా ఉండమంటూ నన్ను తీయని మాటలతో ఆహ్వానించింది.... నేనందుకు అర్హురాల్నా కాదా అని ఆలోచించుకునేలోపే నాకు పెళ్ళయి పోయింది. శోభనంనాడు .... ఎర్రగా బుర్రగా ఉండి—1000 రూపాయల ఉద్యోగస్థుడయిన మా శ్రీవారు — స్త్రీని సంతృప్తి పర్చలేని నపుంసకుడన్న నిజం తేలిపోయింది.

ఈనాడు.... నాకొంపే నాకు వేశ్యాగృహం, నా కాపురంలో నాదొక వేశ్యపాత్ర. తాను శృంగారంలో పాల్గొనలేకున్నా .... శృంగారాన్ని తిలకించాలనే ఆసక్తి ఉన్న నా పతిదేవుడే.... తనకు తానుగా మగవారిని తీసుకొస్తాడు ఇంటికి.... వచ్చినవారితో నేను సుఖపడుతుంటే చూచి ఆనందించటం ఆయన దినచర్య....!!

ఆయనెలాగూ సంపాదిస్తున్నాడు గనుక — డబ్బుకోసం వళ్ళమ్ముకునే పరిస్థితి లేకపోయినా .... భర్తగా ఆయన మానసికోల్లాసం కోసం— పరాయి మగాడితో ఆయన కళ్ళెదురుగానే పండుకునే దుస్థితి — నాది. ఈ జీవితం ఇలా తెల్లారి పోవల్సిందే....సినిమా వేషాలకోసం ప్రాకులాడటం కూడా మానేశాను. ఎప్పుడన్నా స్టిల్ ఫొటోగ్రాఫర్స్ వచ్చి.... రకరకాల యాంగిల్స్‌లో నా ఫొటోలు తీసుకుని— ఎంతోకొంత నా చేతిలో పెట్టి పోతుంటారు.

సినీ తారల జీవితాలు .... కార్లు, కోట్లు, మేడలు, మిద్దెలు, భోగాలు, విలాసమయమే కాదు.... వ్యధలు, బాధలు, దీనాతి దీనగాధలతో కూడి ఉంటాయనటానికి ఇంతకు మించి మరో నిదర్శనం ఎందుకు ?? ●

## సూచనలు సలహాలు

ముఖచిత్రం విషయంలో కాస్త జాగ్రత్త తీసుకోవాలి

—చిన్నకోట నరసింహస్వామి

సెంటర్ బ్లోఅప్ కలర్‌లో వేయండి.

సి. హెచ్. సత్యనారాయణ—పాలకొల్లు

1.25 పైసల ఖర్చుతో.... మేం సినీ గూఢచారి ద్వారా ఇంత కాలక్షేపం పొందుతామనికానీ.... ఇంత మంచి సినీ పత్రిక తెలుగులో వస్తుందని కానీ మేమెప్పుడూ అనుకోలేదు.

యం. సూర్యప్రకాశరావు—రామరాజులంక






కేవలం పాఠకుల పాకెట్‌కు భారం కాకుండా — కేవలం పాఠకుల్ని దృష్టిలో ఉంచుకుని.... ఓ పత్రికను పాఠకుల కోసమే రూపొందించిన పబ్లిషర్ని.... ఓ అర్థ శతాబ్దంలో మిమ్మల్నే చూస్తున్నాను— రియల్లీ వండర్ !!!

టి. శేఖర్ రామాంజ్—ఉరవకొండ

—మెత్తగా పిసికి పెడితే ?? ● పూరీ పొంగదు.... ధబీదిబీమని పిసికి ధఢేల్ మంటూ వేయాలి— అప్పుడే పొంగుద్ది.

ఈరోజు కోట్లు సంపాదించినా గతాన్ని మరచిపోకుండా ఉండేందుకు గాను....రాధిక ప్రియుడు విజయకాంత్ రేత్రిప్పు— హొకాగ్గా లేకుండా నేలపై పడుకుని నిద్రపోతాడు




ఈ మాట అంటున్నది మేం కాదండోయ్....! అక్షరాలా ది గ్రేట్ డైరక్టర్ బాలచెందర్.... ఈయనగారి దగ్గరకు డిస్కో శాంతి వేషం కోసం వెళుతూ చెల్లినికూడా వెంట పెట్టుకుని వెళితే.... ఆయనగారు....

"శాంతీ నీకు నా చిత్రంలో అవకాశం లేదు. కాపీ మీ చెల్లికి ఓ మంచి చాన్సిస్తావంటూ"— తాను డైరక్ట్ చేయబోయే చిత్రంలో డిస్కో చెల్లి లలితకు ఓ మంచి పాత్ర ఇచ్చాడు. బాలచెందర్ లాంటి పెద్ద డైరక్టర్‌కు తన చెల్లి వచ్చడం ఆయన చిత్రంలో అవకాశం పొందడం.... తనకు చాలా ఆనందంగా ఉందంటుంది .... "డిస్కో" .... "థాంక్ గాడ్ !!" తనకు రావలసిన పాత్ర తన చెల్లి కొట్టేసిందని ఏడ్పు లేదు??

దీంతో డిస్కో కుటుంబం దరిదాపు పూర్తిగా చిత్రరంగ ప్రవేశం చేసినట్లే—

డిస్కో తండ్రి ఆనందన్— ఫిల్మ్ డాన్స్ మాష్టర్. డిస్కోశాంతి అక్కకొడుకు "జయరామన్" అనేవాడు బాలనటుడు. డిస్కో తమ్ముళ్ళిద్దరూ అసిస్టెంట్ కెమేరామెన్స్.

ఇక మిగిలింది.... "అమ్మ" అనే మరో చెల్లి. ఈ అమ్మని కూడా అతి త్వరలో రంగ ప్రవేశం చేయించబోతుంది— డిస్కోశాంతి.

హిందీ చిత్రరంగంలో కూడా కాలుపెట్టిన డిస్కో .... పడక సంపాదన, పంగనాన్నుల సంపాదనతోటే తృప్తిపడటంలేదు— తద్వారా తాను ఆర్జించిన సొత్తాన్ని.... ఫిల్మ్ నిర్మాతలకు ఫైనాన్స్ చేస్తూ రెండు చేతులా, రెండు కాళ్ళతో సంపాదిస్తుంది. రియల్లీ లక్కీ ఫెలో !!



యు. డి. సి. :- సారీ సర్! నిద్రలేచి వచ్చే సరికి లేటయింది!

మేనేజర్ :- ఏం నాయనా తమరికిక్కడ నిద్రపోయేది చాల్లేదా ?....ఇంట్లో కూడా నిద్రే పోతున్నావా అయ్ !!....గుర్రుమన్నాడు



# గారడీ రాముడు



మన సంస్థ నుండి వెలువడుతున్న.... మరో సినీ పత్రికలో .... నాల్గు నెలల క్రితమే .... "బ్రహ్మర్షి విశ్వామిత్ర బందోతు నిర్మిస్తాడా" అంటూ ఓవార్తను ప్రచురించాం.

ఇటీవల సభాముఖంగా.... ప్రస్తుతానికి రాజకీయాలకు— ప్రజాసేవకూ అభ్యంతరం ఏర్పడేట్లుంది కనుక చిత్ర నిర్మాణాన్ని వాయిదా వేస్తానంటూ యన్. టీ. ఆర్. వెలిబుచ్చిన అభిప్రాయాన్ని.... మేం ఆనాడే ముందుచూపుతో పాఠకులకు తెలియచేశాం.

ప్రజాసేవ పేరుతో....వీరు చిత్ర నిర్మాణానికి వాయిదా వేశారు బాగానే ఉంది .... ఈ చిత్ర నిర్మాణం పేరుతో రకరకాలుగా గుంజిన డబ్బుల మాటేమిటి?? ఈ చిత్రానికి ఇప్పటికే అడ్వాన్సులు చెల్లించినవారు ఏమయిపోవాలి ?? వీరంతా యన్. టి. ఆర్. గారు పల్లించే ప్రజల్లోని మనుషులు కాదా ?? వీరికి కష్టం వస్తే ఈ దొంగ సన్నాసికేమి బాధ అనిపించదా ?? ఛ! ఛ! సన్నాసిరాముడల్లా దొంగరాముడై పోయి.... ఈ మధ్య మేజిక్ రాము డవుతున్నాడు.... ఈ గారడీ వాడి పాలనలో....ఆంధ్రదేశం ఏం కానున్నదో?? హతోస్మి !!

# పద్మాలయా పరిస్థితి!!....

పద్మాలయా జేనర్‌కి .... ఇటీవల వరుసగా పిక్చర్సన్నీ పి త్తేయటంతో ఆర్థికపరమైన వత్తిడులు పెరగటంతోపాటు .... లేబ్‌లో బకాయి కూడా పెరిగిపోయి కోటి రూపాయలకు చేరుకుంది.

ఒక పక్క కెమేరా మెన్ స్వామి.... మరో పక్క జయప్రద.... ఇంకో పక్కనుండి లేబ్ రమేష్ .... ఇవేకాక రకరకాల వత్తిడులు ....

పాత బకాయిలు చెల్లించనిదే ఇకముందు పద్మాలయావారికి క్రెడిట్ యివ్వకూడదన్న స్థిర నిశ్చయానికి వచ్చేశాడు ప్రసాద్‌లేబ్—రమేష్.

పద్మాలయాలో పనిచేసేకంటే పాండీబజారులో అడుక్కోవడం బెటర్ అంటున్నారు— ప్రొడక్షన్ జనాలు. పాపం ఏం చేస్తాం.... కడుపు నిండిన బాపతు వారిది !!.... కడుపు మండిన బాపతు వీరిది !!




—అప్పుడే నొప్పి అంటే ఎట్లా ?? ఒంగోమని చెప్పి.... మీరు డ్రాయర్ ముడి కాన గంట నేపట్నుంచి తంటాలు పడుతుంటే ....నడుం "నొప్పి" అనక చస్తుందామరి....?

ఇకపై నటి "సరిత" సినిమాలలో నటించదు.

# తిరువత్తియూర్ హోటల్లో దీప రగడ!



తిరువత్తియూర్‌లో ఓ స్టార్ హోటల్ ఓపెనింగ్‌కు .... హోటల్ యాజమాన్యం, రంజని, దీప, చిత్ర మొదలగు సినీతారల్ని ఆహ్వానించారు.... ఫంక్షన్ కాస్తంత జనరంజకంగా ఉంటుందన్న తలంపుతో....

తీరా ఫంక్షన్ సమయంలో.... కుర్రతార— మంచి స్వింగ్‌లో ఉన్న తారక దాని నటి రంజనిని రిబ్బన్ కటింగ్ చేసేందుకు ఆహ్వానించారు హోటల్ యాజమాన్యం.

ఈ విషయం వినగానే దీప రెచ్చిపోయి నానా గలభా చేసి.... "నూరు చిత్రాలలో నటించిన తారను. నేనుండగా పిల్లకాకి దాన్ని రిబ్బన్ కట్ చేయమనటమేమిటంటూ" గొడవ పెడితే....

దీపకు విషయం నచ్చచెప్పి ఆమెను శాంతపరచటానికి పాపం ఆ హోటల్ యాజమాన్యంవారు నానా అవస్థా పడవలసి వచ్చింది.

ఇది 100 చిత్రాలలో నటిస్తే దీనికే గొప్ప— ఎవరికి గొప్ప ?? మరీ ఇంత గలీజుగానా ప్రవర్తించేది. సినీ తారల్ని ఓపెనింగులకు పిల్చినంత బుద్ధితక్కువ మరొకటి లేదు.

## సిల్క్‌స్మిత ఉవాచ



"కొందరమ్మాయిలు సినీ ఫీల్డుకి వచ్చి చెడిపోతారు.... కానీ నేను చెడిపోయే సినీ ఫీల్డుకి వచ్చాను. కనుకనే నేను సక్సెస్ కాగలిగాను.... సినీ ఫీల్డులో సక్సెస్‌ను ఆశించేవారంతా నన్ను ఆదర్శంగా తీసుకోవచ్చు"....

అంటే చెడిపోయినోళ్ళందర్నీ సినీ ఫీల్డుకి రమ్మనా దీని ఉద్దేశ్యం ... వార్నీ ??



నటి రాధకు బాగా కలిసొచ్చిన కారణంగా— కె.బి.టి. - 3634 అనే అంబాసిడర్‌నే ఎక్కువగా ఉపయోగిస్తుంది.

# "రవీంద్రభారతి" ఎంటోడి అబ్బ సొమ్మా?



అవి నిలదీసి అడిగేవారు లేకపోబట్టే .... మొన్న మన భాగ్యనగరం రవీంద్రభారతిలో జరగవలసిన "అభినందనా అవార్డ్సు" సభను.... చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరుపుకోవాల్సి వచ్చింది....

"రవీంద్రభారతి"ని ఈ ఫంక్షన్‌కు ఇస్తామని చెప్పి మూడువేల రూపాయలు "అభినందన" ఆర్గనైజర్సు నుండి తీసుకున్న తర్వాత.... ఈ ఫంక్షన్‌కు యన్.టి.ఆర్.ను ఆహ్వానించలేదనీ- తెలుగుదేశంకు చెందినవారెవరూ ఈ ఆర్గనైజర్సులో లేరనీ.... కేవలం ఈ కారణాలవల్లనే ఈ ఫంక్షన్‌కు రవీంద్రభారతిని ఇవ్వటానికి నిరాకరించారు. ఆడిటోరియం ఇవ్వకపోతే పోయె — మా మూడువేలన్నా మాకివ్వండి అంటే— తీసుకున్న డబ్బు తిరిగి ఇచ్చే ఆనవాయితీ మాకు లేదు కావాలంటే మరో ఫంక్షన్ ఏదయినా ఏర్పాటు చేసుకోండి— ఆరోజు మీకు ఆడిటోరియం ఇస్తాం అంటారట - రవీంద్రభారతి ఆర్గనైజర్స్.

ఆంధ్ర రాష్ట్రంలో.... రవీంద్రభారతి లాంటి ఓ ఆడిటోరియంను అద్దెకు తీసుకోవటానికి కూడా .... అధికారపార్టీ రికమండేషనో, అన్నపార్టీ నేతల ఆమోదముద్రో కావాలన్నమాట....

అహో !! తెలుగుజాతి నేతపాలన ఎంత వైభవంగా ఉందో తిలకించండి !!....

ఆశ్రిత పక్షపాతం— అధికార వ్యామోహం — అధిక ప్రసంగాలు తప్ప అన్న పార్టీలో మరింకేముంది ??



తాను పలుభాషా చిత్రాలలో నటిస్తూ .... సూపర్ హీరోయిన్ అయినప్పటికీ ఈరోజుకీ భానుప్రియ తన తొలిచిత్రం "సితార"ను మరచిపోలేదు .... ఈ చిత్రంకోసం ఇంటర్వ్యూకు తానే చీరెనయితే కట్టుకునివెళ్ళిందో ఆ చీరెను ఇప్పటికీ అలానే భద్రంగా దాచుకుంది— భానుప్రియ. గత జీవితాన్ని మరచిపోయి... ప్రస్తుత ప్రాభవానికి ఎగిసిపడే సినీతారలున్న ఈ రోజుల్లో ఈమాత్రం.... మంచి మనసుండటం— హర్షణీయమే.

టీ.వీ సీరియల్ "రామాయణం"లో శ్రీరాముడు సీత పాత్రలు ధరిస్తున్న అరుణ్ గోవిల్, దీపిక .... చైన్‌స్మోకర్స్ ... మందంటే చాలు వరుసలో ముందు వీరిద్దరే కనపడతారు....

అలాంటి ఈ జంట.... శ్రీరాముడు, సీతా సాధ్విలాంటి పౌరాణిక పాత్రలు ఈ సీరియల్ కోసం పోషించటం మొదలెట్టాక— మందుకు, సిగరెట్లకు పూర్తి దూరంగా ఉంటున్నారట....

వాట్ ఎ వండర్ ??

ఈ పక్షం కలల్లో కథానాయకి శీర్షిక
- విజేత
గరిగ నర్సయ్య- రామకృష్ణాపూర్

# వెండితెర పైకి మరోమారు విజయనిర్మల!



ప్రముఖ నవలా రచయిత గిరిజశ్రీ భగవాన్ గారి కథతో రూపొందించబడుతున్న "కలెక్టర్ విజయ" చిత్రానికి.... నటశేఖరుడు కృష్ణ సతీమణి శ్రీమతి విజయనిర్మల దర్శకత్వం వహిస్తూ.... ఆ చిత్రంలోని ప్రధాన పాత్రను కూడా తానే పోషించబోతుంది.

చాలాకాలం తర్వాత .... తిరిగి చిత్రరంగ ప్రవేశంచేస్తున్న విజయనిర్మలను.... ఈ చిత్రం క్లిక్ అయితే మాత్రం .... వరుసగా తమ చిత్రాలలో .... మంచిమంచి పాత్రలకు బుక్ చేసుకునేందుకు నిర్మాతలు సంసిద్ధంగా ఉన్నారు.

ఆరు లక్షలిచ్చి .... శారద చుట్టూ తిరిగి ఆమెను బ్రతిమిలాడే బదులు....హాయిగా మేడమ్ విజయనిర్మలనే బుక్ చేసుకుంటే— అన్ని రకాలుగా ఆమె సహకరిస్తుందన్న అభిప్రాయం నిర్మాతలలో అధికంగా కన్పిస్తుంది.

"కలెక్టర్ విజయ" చిత్రంలో విజయనిర్మల ధరించే పాత్రను.... తెలుగు ప్రేక్షకులు మెచ్చుకుంటే.... నటి శారద అహంకారానికి కొరలు పీకినట్లే అవుతుంది.

శారదకోసం పాత్రలు అల్లి.... శారదనే రికమండ్ చేసి— శారదకొచ్చే రెమ్యునరేషన్‌లో పర్సంటేజీలు కొట్టేసే— లంబూజంబూలయిన పరుచూరి బ్రదర్స్ ఆటలు కట్టించినట్లూ అవుతుంది....

విజయనిర్మల నిర్మిస్తున్న విజయకృష్ణా కంప్యూటరైజ్‌డ్ రికార్డింగ్ థియేటర్ నిర్మాణం ఆగిపోయింది. ఈ స్థానంలో.... ఓ త్రీ స్టార్ హోటల్ నిర్మాణం అవుతుంది.... ఎంతయినా వ్యాపారపక్క తెలిసిన ఘనులు కనుక .... ఎప్పుడు ఏది చేయాలో. ఏది ఎక్కువ లాభసాటిగా ఉంటుందో అదే చేస్తారు....




"అయ్యగారున్నారటోయ్"

"లేరండయ్యా!! బయటకు వెళ్ళారు .... ఓ అరగంటలో వస్తారు. కూర్చోండి"

"పోనీ అమ్మగార్నయినా పిలవ్వోయ్! ఆమె గారితోనే మాట్లాడి వెళతాను"....

"అంటే మరోగంట వెయిట్ చేయాలి అమ్మగారిప్పుడే మేకప్ ప్రారంభించారు".

# పద్మాలయపై ప్రభుత్వాం కుటిల చర్య!

పద్మాలయా స్టూడియో విషయంలో.... చర్య తీసుకోబోయే ముందు.... పద్మాలయా అధినేతలకు.... ముందుగా నోటీసు యివ్వాలంటూ.... అన్నగారి "అంధ" ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.

పద్మాలయా స్టూడియో చట్టవిరుద్ధంగా నిర్మించబడిందంటూ.... చట్టమంటే అర్థం తెలియని .... నేనే చట్టం .... చట్టం నా చుట్టం అనే సన్యాసిరాముని ప్రభుత్వం.... ఆ స్టూడియోను కూలద్రోయటానికి ప్రయత్నించినపుడు ....

—శ్రీమతి సిగ్గుపడే వేళేది....? "సాగరసంగమ్"— వేళ.

1986లో హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీచేసి.... ప్రభుత్వం తీసుకునే ఆ దుందుడుకు చర్యను విరోధించింది.

ఆ తర్వాత కూడా బూడిద రాముడుగారు తన గాడిదపనులు మానకుండా.... ఈ గొడవను అసెంబ్లీదాకా తీసుకెళ్ళి.... పద్మాలయా స్టూడియో విషయంపై విచారణ జరిపేందుకో కమిటీని నియమించాడు.



మొన్న ఆగస్టు నెలలో.... తమ విచారణ పూర్తయిందంటూ ఈ కమిటీవారు అన్నగారికి సమర్పించిన దర్యాప్తు నివేదికను ఆధారం చేసుకుని.... మరోసారి పద్మాలయాపై దండెత్త చూసిన అగ్రజాగ్రజుని ఆవేశానికి .... ఈ కమిటీపై పద్మాలయా నేతలు చేసిన ఆరోపణలను పురస్కరించుకుని రాష్ట్ర హైకోర్టువారు ఆనకట్ట వేశారు.

ఒకపక్క తనపై భూములు ఆక్రమించుకున్నాడన్న నేరారోపణలున్నా.... తమ కుటీరాల విషయాన్ని ఇప్పటికీ ప్రతిపక్షాలు వేలెత్తి చూపుతున్నా.... అక్కడికి తానేదో అతి పవిత్రుడయినట్లు .... కేవలం స్వార్థ చింతనతో.... రాజకీయ దుగ్ధతో.... కుళ్ళు మనస్తత్వంతో.... మన రామన్న చేస్తున్న ఈ తప్పుడు వ్యవహారాన్ని.... ఆరుకోట్ల ఆంధ్రులూ మీరెలా సహించగల్గుతున్నారు ???




డొడ్లో అంట్లు తోమే పనిమనిషి ... నాటు అందాలు ఎగాదిగా చూస్తున్నాడు.... తండ్రి. అంతలోకి దొడ్లోకి కొడుకొచ్చాడు....

తండ్రి (కోపంగా):- నీకిక్కడేం పని.... లోపలకు తగలడు.

కొడుకు:- దొడ్లోతమకేంపనో కనుక్కు రమ్మన్నది అమ్మ.

## అభిప్రాయాలు ...



ప్రారంభ సంచిక సిసీ గూఢచారి .... మా మనసుల్ని దోచుకుంది .... తెలుగులో ఇంత తక్కువ వెలతో ఓ పత్రికను అందించిన.... సుధా పబ్లికేషన్స్ యాజమాన్యాన్ని అభినందించకుండా ఉండలేం.

ఏ. వి. వి. రావు—రాజమండ్రి.



అతి తక్కువ వెల.... ఎంతో విలువయిన విషయాలు.... రెండుగంటల చక్కని కాలక్షేపం కోసం— వార్తలు, వ్యాఖ్యలు, విమర్శలు, జోక్స్, కార్టూన్సు.... మీ భాషలో చెప్పాలంటే .... వామ్మో !! వోర్నాయనో

కడియం ప్రభాకరశాస్త్రి—పాలకొండ

# బూతు భాగోతం!!



సర్దార్ కృష్ణమనాయుడు

హీరోయిన్ :- అబ్బా ఏమిటా కొరకటం

హీరో :- నువ్వేదో ఆలోచనలో ఉండి ఏమిటా పెట్టడం

—సత్యశ్రీ కల్యాణ్ - మంటాడ.



"దున్నేందుకు భూమి ఉండాలేగాని ఎన్ని ఎకరాలయినా దున్నగలను".

పై సంభాషణ "ముద్దుల క్రిష్ణయ్య" సినిమాలో మన హీరో బాలకృష్ణ హీరోయిన్‌తో మాట్లాడే సంభాషణ.

యమ్. వి. రమణారెడ్డి—విడపనకల్లు.

## బూతు భాగోతం

ఈరోజు ఏ సినిమా చూసినా .... ద్వందార్థ సంభాషణలు — చండాలపు మాటలు, బూతు పాటలు మీరు చూసిన సినిమాలలో మీకు గుర్తున్న బూతు సంభాషణలు, పాటల చరణాలు క్లుప్తంగా వ్రాసి పంపండి .... సినిమా పేరు తెలియచేయటం మరువకండి సుమా !!

ప్రతిపక్షం ఓ మంచి బూతుభాగోతానికి పది హేను రూపాయలు పారితోషికం ఉంటుంది.



—గౌతమి—

ఈ సినిమాలో కె. విజయ డైలాగ్‌లు. "ఇంత మందికి షాట్ ఇప్పిస్తాను అని నా షాట్ సంగతి మరచిపోరావా నేను హీరోయిన్ అయిన వెంటనే షాట్ మీద షాట్, షాట్ మీద షాట్‌లు

మనము మాత్రం ఏమడుగుతున్నాం ఒకే ఒక షాట్ ! విప్పిస్తాను కాని ఒకే ఒక షాట్.

కర్రి. అమ్మిరెడ్డి—ఏలూరు



—దొంగోడొచ్చాడు—

కృష్ణ రాధతో మూడు ముక్కలాట ఆడు. సమయంల్లో రాధతో కృష్ణ

ఎత్తు ముక్క....

నీవు ఎత్తమనంగనె ఎత్తుతాజా

ఎత్తు ఎత్తహె ముందు పై ఆట ఆడు.

పై ఆట ఎందుకు నీ బొమ్మమీద ఎంతయినా ఆడ్తా మొదట ఆటలోనే నీవో నేనో తేలిపోవాలి.

"ఎత్తి చూస్తావా వెధవ ముందు డబ్బుకట్టు నేనే ఎత్తి చూపిస్తా."

వి. వెంకటరెడ్డి—శ్రీశైలం

భవిష్యత్‌లో ఏదో ఒకనాడు తన తండ్రిలా తానూ దర్శకత్వం వెలగబెడతాడట— బొర్రబాలయ్య

# సిగ్గూశీలం మానం మర్యాద లేదా ??

అయితే అర్జంటుగా ఒకసారి .... దాసరిని కలవండి.... తాను తీయబోయే సిన్మాలో మీకు మంచి చాన్సులిస్తాడట.

"రామ్ తేరీ గంగా మైలీ" చిత్ర కథానాయిక కోసం.... రాజకపూర్ ఎంత భారీ లెవెల్లో వెదికి "మందాకిని"ని పట్టుకున్నాడో....

అంతకు పదింతలు భారీగా వెతికి ఓ కొత్త మొహాన్ని తన స్వంతచిత్రం "తెలుగింటి ఆడ బిడ్డ" ద్వారా హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం చేయాలన్నది దాసరి కోరిక. దీని కోసం.... ఈయన దాదాపుగా రెండున్నర వేల మందిని ఇంటర్వ్యూ చేశాడు— అయినా ఫలితం శూన్యం.

ప్రస్తుతం తన మనుషుల్ని .... కోనసీమ పంపించి .... మంచి ఫ్రెష్ పిల్ల ఎవరయినా దొరుకుతుందేమోనని అన్వేషణ ప్రారంభించాడు .... ఈ అన్వేషణ కూడా సత్ఫలితాలనివ్వలేదు.

అందుకే చెబుతున్నాం.... మానం మర్యాద.



సిగ్గు శీలం గురించి పట్టింపులేనివారెవరయినా ఉంటే కాస్తంత ముక్కూ మొహం బాగుంటే .... అర్జంటుగా దాసరిని కాంటాక్ట్ చేయండి. ఏమో ? భావి తెలుగు సూపర్ నటీమణి మీరే అవుతారేమో ?? ఎవరు చూడొచ్చారు.... ట్రై యువర్ లక్ !! ●

# భజన రంజని

"ఆంధ్ర పత్రిక" సంస్థనుండి వెలువడుతున్న సినిమా పత్రిక .... "సినిమా రంజని"లో భజన ఏమాత్రం ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.... ఒక్కసారి ఈ పత్రికను చదివితే ఇట్టే చెప్పేయవచ్చు.



ఈ పత్రికని మద్రాసులో.... సినీ జనాలు ముద్దుగా "భజన రంజని" అని పిలుస్తారు. ఈ పిలుపు ఎంత పాపులర్ అయిందంటే....

ఈమధ్య పాండీబజార్‌లోని .... "ఆంధ్రా కిళ్ళీషాపు"కు వచ్చి ఓ కుర్రాడు "భజన రంజని" ఒకటివ్వమని అడగటం మా చెవులారా విన్నాం....

భజనచేయటం తప్పుకాదు.... కానీ అది మరీ శృతిమించిపోతే .... అసహ్యం పుడుతుంది. "భజన రంజని" పాత్రికేయులూ ఇప్పటికయినా కాస్త బుద్ధి తెచ్చుకుని.... భజన రంజనిని సినిమా రంజనిగా తీర్చిదిద్దితే అందరూ హర్షిస్తారు. ●

—టాంకులో ఆయిల్ పొర్లిపోతుంది—?? ● అంత ఆయిలెలా నిల్వ చేశావు మహాశయా??

ఎన్నేళ్ళ స్తారు ??

కేరళా సిస్టర్స్ అంబికా రాధలకు.... నటి సుహాసిని అంటే అసలు గిట్టదు....

# కలల్లో కథానాయకి!



శ్రీదేవి.... శ్రీదేవి.... శ్రీదేవి.... నా గుండె లబ్ డబ్ అనడం మానేసి శ్రీదేవి. శ్రీదేవి అంటూ కొట్టుకోవటం ప్రారంభించింది .... ఎన్నేళ్ళగానో ఎన్నాళ్ళగానో నేను ఎదురుచూసిన ....నా దేవి దర్శనం....ఆ దేవితో పొందు....!!

10 వేల రూపాయలిచ్చి శ్రీదేవిని ఆ రాత్రికి బుక్ చేసుకున్నాను.... కోటీశ్వరుడి పుత్రుడ్ని నాకీ 10 వేలు లెక్కలేదు.... కానీ నా ప్రణయ దేవతతో పొందు— అది నాకు స్వర్గం. నేను ఎదురుచూసిన క్షణం రానేవచ్చింది .... నా అందాల శ్రీదేవి పాలనురుగు లాంటి తెల్లని నైటీలో.... వయ్యారంగా అడుగులేస్తూ.... నా గదిలోకి వచ్చేసింది....

తన క్రింది పెదవిని .... పై పంటితో నొక్కుతూ కవ్వింపుగా ఓ చిరునవ్వు నవ్వి.... నాలోని అణువణువులో మన్మధ జ్వాలల్ని రేపింది శ్రీదేవి. అంతే బిగియార నా కౌగిలిలో నా దేవిని బంధించి ఉక్కిరి బిక్కిరి చేసేస్తూ... చేతులపై ఎత్తుకుని బెడ్ పైన పడేశాను....

ఆ మరుక్షణం ఆమెలో నేను.... నాలో ఆమె ఏకమైపోయి.... ఎటోఎటో దూర దూర సుదూర తీరాలకు చేరిపోతున్నాం .... వళ్ళు తెలియని మైకంలో శ్రీదేవి. శ్రీదేవి అంటూ కలవరిస్తున్నాను.... పలవరిస్తున్నాను.... నా దేవిని ఇంకా. ఇంకా ఇంకా దగ్గరగా నా గుండెలకి హత్తుకోవాలని. ఇంకా ఆమెలో లీనమైపోవాలని కట్టలు తెగిన ఉత్సాహంతో .... నా కౌగిలి బిగువు చేశాను....

"ఒరేయ్.... ఏమిట్రా దేవీ నా దేవీ అంటూ నన్ను వాటేసుకుని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నావ్ .... శ్రీదేవి కలలోకేమన్నా వచ్చిందా. లేరా లే" అంటూ నా రూంమేట్ తట్టి లేపటంతో.... నాకు నిద్రాభంగం అయింది....

కముజు నరసింహారావు—కోపల్లె



ఈరోజు ఒక చిత్రానికి.... 35 లక్షలదాకా తీసుకుంటున్న హిందీ హీరో ధర్మేంద్ర చేతిలో 80 చిత్రాలున్నాయ్.... మనకూ ఉన్నారు హీరోలు .... బెండుగారికి గానీ. చింపాంజీరావు గారికి గానీ. పిసుకుడుగారికి గానీ ఎవరికయినా సరే 103 మించి చిత్రాలు చేతులో ఉన్నాయా ??.... "నో" !!.... అయినా పేరుకు మాత్రం నటశేఖరులు .... నటవిభూషణులు.... సిగ్గూ శరం లేకపోతే సరి.


ఈ పక్షం బూతు భాగోతం - విజేత

శ్రీ వి. వెంకటరెడ్డి - శ్రీశైలం.

—నా గన్ రిపేరు కెళ్ళింది— మీ గన్ ఇస్తారా కొన్నాళ్ళు—?

"గన్" అంటే ఇదేమన్నా పెన్ అనుకున్నావా....అఁయ్ !!

# సైదులు దయతల్చక పోతే సబ్సిడీయే లేదు!




ఆంధ్ర రాష్ట్రంలో చిత్రనిర్మాణం కావిస్తే.... నిర్మాతలకు 2 లక్షల రూపాయల సబ్సిడీ ఇస్తామంటూ ప్రకటించింది.... మన రాష్ట్రప్రభుత్వం

కానీ మనరాష్ట్రంలోనే చిత్ర నిర్మాణం గావించిన నిర్మాతలు సబ్సిడీకోసం వెళితే.... వెధవ ప్రశ్నలేయడం — కాలహరణం చేయటం తప్ప— నిర్మాత చేతికి సబ్సిడీ రాదు.

విధివశాత్తూ.... వీరేసే యక్షప్రశ్నలన్నింటికీ జవాబు చెప్పినా.... అన్నగారిదో, అల్లుడిగారిదో అంధపాలనలోఉన్న మరే పచ్చచొక్కా గాడిదదో రికమండేషన్ కావాలి. కమీషనర్ సైదులుగార్ని మెప్పించి ఒప్పించగలిగితే చాలు .... సబ్సిడీ వెంటనే చేతికొస్తుంది.... లేదంటే సంవత్సరాలు గడిచినా ఫైలు పక్షవాతపురోగిలా అలానే పడి ఉంటుంది.

తెలుగుదేశం ముద్ర ఉంటేచాలు.... తెలుగు నిర్మాతలకు సబ్సిడీ అతి తేలిగ్గా అందిపోతుంది .... లేదా వారి అవస్థలు పైవాడికే ఎరుక.

గత సంవత్సరం అగస్టు నెలలో.... అన్నగారి ఆమోదం ఉన్న కారణంగా ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ లేకపోయినా ఓ నిర్మాతగారికి.... సబ్సిడీ చెక్ అందిపోయింది .... ఆ వివరాలు కూడా మా దగ్గర ఉన్నాయ్....

2 లక్షలంటూ ఆశపడటమే తప్ప.... నిర్మాత చేతికొచ్చేది మాత్రం— 1 లక్ష 20 వేలే. చిత్ర నిర్మాణం ప్రారంభిస్తే— 2 లక్షలు సబ్సిడీ వస్తుంది— 2 లక్షలు మనం పెట్టుబడి పెడితే- నాల్గు లక్షలు ఫైనాన్స్ వస్తుంది — పూజరోజు బిజినెస్ అయి మరో రెండు లక్షలు అడ్వాన్సు రూపంలో చేతికొస్తే....సినిమా తీయటం ఏముంది సో సింపుల్ అనుకుని ఊబిలోకి దిగారా.... మీ పని గోవిందే !!! ●




ఏ సినీతారని ప్రశ్నించినా.... తామింత ఉన్నత స్థితికి రావటానికి కారణం.... తమ తల్లులే అంటారుతప్ప.... మానాన్న కారణమని ఒక్కరూ చెప్పరావరేం.

"అసలు తండ్రెవరో వారికి తెలిసేది పైగా???"

"....!?....?!" ●



# కలల్లో కథానాయకి!




ఆరోజు.... వి. జి. పి గార్డెన్స్‌లో షూటింగ్ .... చెవర్లెట్ లోంచి నేనలా కాలు క్రింద పెట్టి పెట్టకనుంచే.... "హీరోగారొచ్చారు - హీరోగా రొచ్చారు" అంటూ నా చుట్టూ మూగారు — యూనిట్, నిర్మాత, దర్శకులు — షూటింగ్ ప్రారంభమయింది....

నా హీరోయిన్ విజయశాంతి.... స్విమ్మింగ్ డ్రస్‌లో.... మేమిద్దరం డ్యూయట్ పాడాలి. నా వంటిమీద డ్రాయర్ ఉంటే చాలన్నాడు దర్శకుడు రాఘవేంద్రరావు. ఇద్దరం స్విమింగ్ పూల్‌లో దిగాం .... నేను కొత్త హీరోనన్న సంశయం ఏమాత్రం లేకుండా చాలా క్లోజ్‌గా మూవ్ అవుతుంది— విజయశాంతి....

నీటిమీద మా తలలు మాత్రమే కన్పిస్తున్నాయ్.... సాంగ్‌కు అణుగుణంగా మా పెదాలు కదులుతున్నాయ్ .... ఆదే క్షణంలో — నీటి అడుగున .... మా నాలుగు కాళ్ళు పెనవేసుకున్నాయ్.

ఒక్క క్షణం నా శరీరం విద్యుత్ ఘాతానికి గురయినట్టు వణికిపోయింది .... అల్లరి విజయశాంతి నీటి అడుగున చేసిన చిలిపి పనికి నాలో ఉద్రేకం బుసకొట్టిన నాగులా- పడగ ఎత్తింది....

పాటలో ఓ భాగంగా.... ఆమెని నేను పొదివి పట్టుకోవాలి. నా రెండుచేతులూ విజయశాంతి శరీరాన్ని దృఢంగా పెనవేసుకున్నాయ్.... అంతే మరో చిలిపిపని చేసింది శాంతి .... ఆ చిలిపి పనికి ప్రతిఫల.... నాకు వస్త్రాపహరణం. ఆ తర్వాతనే నాకు అర్థమయింది.... ఆ అల్లరిపిల్ల కూడా అదే స్థితిలో ఉందని .... పాటలోని రిధమ్‌కు అనుగుణంగా ... మేం ఊగిపోతున్నాం.... నీటిపై మా శిరస్సులు మాత్రమే ఆ యూనిట్ అందరికీ కన్పిస్తున్నాయ్. కానీ నీటి అడుగున మా బూతుపని ఎవరూ గుర్తించటల్లేదు ... డైరక్టర్ కట్ చెప్పాడు.... విజయశాంతి నా కౌగిట్లోంచి విడిపోయి.... ఒడ్డెక్కేసింది.... ఆమె చేతిలో నా అండర్‌వేర్ చూడటంతో నా గుండె ఆగినంత పనయింది....

ఎలా ?? వంటిమీద బట్టల్లేకుండా నేనెలా బయటకు రావాలి....ఆలోచనల్తో బుర్ర వేడెక్కుతుంది— హఠాత్తుగా కోడి కూత.... కళ్ళు తెరిచి చూస్తే.... తూర్పున వేగుచుక్క.... నా కల చెదిరిపోయింది.

ఎల్. ప. చంద్ర—ధర్మవరం



అత-వందంటి పిల్లాడ్ని ప్రసవించింది.... మాటల మధ్యలో.... "అతా మన బాబు ఎవర్ని పోలికంటావ్" ....లాలనగా అడిగాడు భర్త ....కాంతారావు.

"అబ్బా మీరు మరీ అమాయకులండీ ! ! ఆర్నెల్ల క్రితం మన పోర్షన్ కాళీచేసి వెళ్ళిన రమేష్‌లా అచ్చుగుద్దినట్లులేడూ మన బాబు"

—హోమ్మో— దూరిందికానీ రావడంలా ?? కుక్క పనులు చేస్తే ఇంతే .... జాగ్రత్తగా పీకు....?

అందిన వేషాలులేక.... లంగా నృత్యాలు చేయటానికి కూడా సిద్ధమైంది.




## అమితాబ్ రాజకీయసన్యాసం!

నేను ఇకపై .... రాజకీయాలకు దూరంగా ఉంటానంటూ హిందీ సూపర్‌స్టార్ మన ప్రధానికి కూడా తెలియచేసినట్లు తెలుస్తుంది. అలహాబాద్ వియోజకవర్గ ప్రజలకు కూడా ఈసారి తాను పోటీ చేయనని ఇప్పుడే చెప్పేస్తున్నాడు అమితాబ్.

ఈయన నిష్క్రమణ కారణంగా ఖాళీ అయిన అలహాబాద్ సీటునుండి తాను పోటీ చేసేందుకై .... ఇప్పుడిప్పుడే రాజకీయాలలోకి ప్రవేశిస్తూ .... ఓనమాలు దిద్దుకుంటున్న రాజేష్‌ఖన్నా ప్రయత్నిస్తున్నాడని వార్తలందుతున్నాయ్ .... ఈ వార్త నిజం అనేందుకు నిదర్శనం— అమితాబ్ రాజకీయరంగాన్ని — ప్రజాసేవనూ మరచిపోయి కేవలం తన దృష్టినంతా.... చలన చిత్ర రంగంపై మళ్ళించటమే.

నటన పేరుతో లక్షలు దొబ్బే దొంగ నాయాళ్ళ .... తమకేదో ప్రజాసేవ పేరుతో ఒరగబెడతారని భావించి వీరిని అందలమెక్కించారే.... ఈ తప్పంతా ఆ ప్రజలది. అమితాబ్‌ది ఏమాత్రం కాదు !!



యస్.ఐ.:- చూడమ్మా- మీరేమో ఆరడుగుల నాలుగు అంగుళాల పొడవున్నారు.... ఇతనేమో నాలుగడుగుల ఆరు అంగుళాల కన్నా ఎత్తులేడు ఇతగాడు మిమ్మల్ని ముద్దు పెట్టుకున్నాడంటూ కంప్లయింట్ ఇస్తున్నారు... అతడికి మీ బుగ్గ ఎలా....?? సంకోచిస్తూ ఆగిపోయాడు యస్.ఐ.

ఆమె:- నేను వంగితే నా బుగ్గ అతనికందదటండీ మీరుమరీను.... ముందు నా కంప్లయింట్ రిజిస్టర్ చేసుకోండి.

### ఔనా యిదా నో??

* 1954లో రాజకపూర్ నిర్మించిన "ఆవారా" చిత్రం రష్యన్. టర్కిష్. పర్షియన్. అరబిక్ భాషల్లోకి అనువదించబడి ఇతర దేశాలకు ఎక్స్‌పోర్టు చేయబడింది.
* థియేటర్లు అద్దెకు తీసుకునే విధానం భారత దేశంలో తొలుతగా 1936లో ప్రారంభమయింది. బొంబాయిలోని బొంబేటాకీస్‌వారు "ఒపేరాహౌస్ సినిమా" అనే థియేటర్‌ను మొట్ట మొదటగా అద్దెకు తీసుకున్నట్లు భారతీయ చలనచిత్ర చరిత్ర చెబుతుంది.
* కుటుంబ నియంత్రణపై.... డాక్యుమెంటరీ ఫిల్మ్స్ ఈరోజు మనం విరివిగా చూస్తున్నాం .... కానీ 1929లోనే "బర్త్ కంట్రోల్" పేరుతో కుటుంబ నియంత్రణపై ఓ డాక్యుమెంటరీ చిత్రాన్ని ఇంపీరియల్ స్టూడియో వారు నిర్మించారని తెలిస్తే.... కించిత్ ఆశ్చర్యం కలగక మానదు.

—తమరి వయసెంత....? ● వయసు చాలా.... గోత్రాలు వద్దూ పొడవూ కూడా కావాలా ??

## సినీ డిటెక్టివ్, వండర్ వరల్డ్ సినీగూఢచారి అడ్వర్‌టైజ్‌మెంట్ రేట్లు

సినీ డిటెక్టివ్ మరియు వండర్ వరల్డ్ పక్షపత్రికలకు

| | | రూ॥లు. |
|---|---|---|
| బ్యాక్ కవర్ పేజీ (మల్టీకలర్) | — | 2500 |
| కవర్ ఇన్సర్స్ (సింగిల్ కలర్) | — | 1500 |
| ఫుల్ పేజీ | — | 1000 |
| హాఫ్ పేజీ | — | 750 |

సినీ గూఢచారి బాండ్ 007

| | | రూ॥లు. |
|---|---|---|
| బ్యాక్ కవర్ పేజీ (మల్టీకలర్) | — | 1500 |
| కవర్ ఇన్సర్స్ (సింగిల్ కలర్) | — | 750 |
| ఫుల్ పేజీ | — | 500 |

కాంట్రాక్ట్ పద్ధతిపై అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చేవారికి స్పెషల్ కన్సెషన్ ఇవ్వబడుతుంది.

వివరములకు.... అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, సుధా పబ్లికేషన్స్ విజయవాడ—11.

# కలల్లో కథానాయకి!





అదేంటో కాని.... మదించిన మత్తగజాల కుంభస్థలాల్లా.... చనుద్వయం ఉన్న ఆడదాన్ని చూస్తేచాలు.... నేను తట్టుకోలేను.... కేవలం ఈ కారణంగానే ఇందరు హీరోయిన్లు ఉన్నా.... నా మనసును దోచుకున్న తార మాత్రం .... "వై. విజయ".

మన్మధునిలోనే మరులు రేపగల .... హిమ పర్వత సదృశాలయిన ఆమె పాలిండ్లు చూస్తే చాలు... నాలో ఎక్కడ్లు ప్రారంభమవుతాయ్....

ఆరోజు రాత్రి....

నా గదిలో.... బెడ్ మీద వై. విజయ....అమె మీద నేను నామీద ఆమె.... శృంగార సామ్రాజ్యాన్ని ఎవరికివారే కైవసం చేసుకోవాలన్న తలంపుతో పోరాడుతున్నాం .. కుమ్ములాడుతున్నాం. వేడెక్కిన ఇరువురి శరీరాల రాపిడికి సెగలు పొగలు లేస్తున్నాయ్ తప్ప.... విజేత లెవరో తేలటల్లా ....? విజయం ఎవరినీ వరించలా....

"డాళింగ్" అంటూ నా చెవిని తన పెదాలతో పట్టుకుని.... "వాత్సాయన రతిభంగిమలన్నీ ప్రై చేద్దామా" అంది.... నేను ఓకే! అనడం.... మేమిరువురం .. ఖజురహో శిల్పాలను గుర్తుకు తెచ్చుకుంటూ, వాత్సాయన రతిభంగిమల్ని స్ఫురణకు తెచ్చుకుంటూ.... ఒక్కొక్క భంగిమలో .... కొంతసేపు.... శృంగార రసకేళిలో రతీ మన్మధుల్లా....విహరిస్తున్నాం....అదేం భంగిమో నాకు బాగా జ్ఞప్తిలేదు— అలా చేసుకుందామా అంది.... "ఓ నీ యిష్టం" అన్నాను నేను పొగ రెక్కిన కోడెదూడలా— రెచ్చిపోతూ.

ఆ సరికొత్త భంగిమలో .... ఉద్రేకంలో ఊగిపోతూ ...."ఒక్కసారి"....అంతే నా నడుం కలుక్కుమంది — నా కల చెదిరింది .... ఈ రోజుకీ ఆ నడుం నొప్పి తగ్గలేదు.... ఆ కలనీ నేను మరచిపోలేదు....

గరిగ నర్సయ్య—రామకృష్ణాపూర్

—"పెట్టిన తర్వాత తీస్తాం" .... సమస్యా పూరణ చేయండి ? ● "బెడ్ రూం తలుపు గడియ పెట్టిన తర్వాత లైట్ తీస్తాం"— ఓకేనా ??

ముచ్చెమటల అరుణ.... తనకు పెళ్ళి కాలేదని ఒకపక్క వాదిస్తుంటే.... అరుణ మొగుడితో కల్సే వచ్చిందని... ఓ సినీ పత్రిక ఆరోపిస్తుంది

## బ్లూఫిలింలో నటిస్తావా — అరుణా



మూడక్షరాల పేరు గల మన తెలుగు హీరో గారికి.... అర్జంటుగా ఓ పాతిక వేలు అవసరం వచ్చి....గత పరిచయాన్ని పురస్కరించుకుని....

ముచ్చర్ల అరుణకు ఫోన్ చేసి.... "అరుణా ఓ పాతికవేలు అర్జంటుగా అవసరం సర్దుతావా" అని అడిగితే .... "మీరు అడగడం, నేను లేదనటమా—రండి ఇస్తా" అంటూ సమాధానం చెప్పి...

తీరా ఇంటికెళ్ళాక...."పాతికవేలేం ఖర్మ.... బ్లూ ఫిలింలో నటిస్తానంటే.... యాభయ్ వేలిస్తా.... ఆర్ యు రె..డీ?.... మీరు ఊ అనండి తెల్లారే సరికి మీ చేతిలో యాభయ్ వేలుంటాయ్" అందట....

అరుణ మాటలతో అదిరిపడ్డ.... హీరోగారు...."తల్లీ నీ పాతిక వేలకో దణ్ణం నీ బ్లూఫిలింస్‌కో దణ్ణం.... నన్నిలా బ్రతకనియ్" అంటూ ఓ నమస్కారం పెట్టి.... కాళ్ళకు బుద్ధిచెప్పేశాడు.

ఈ విషయం .... పబ్లిక్‌గా ఎ. వి. యం. స్టూడియోలో....తన ఫ్రెండ్స్‌తో చెప్పి ముచ్చెమటల అరుణ విరగబడి నవ్వేస్తుంది....

ఇంతకీ బ్లూఫిలిం పేరు వినగానే పారిపోయిన ఆ మూడక్షరాల హీరో ఎవ్వరో ఊహించగలరా....??.... "సుమన్" మాత్రం కాదు.... మరెవరయి ఉంటారు???

## వీధికెక్కిన సారిక

కమల్‌హసన్‌ను కట్టుకోవటంతో .... తాడు తెగిన గాలిపటం లాంటి తన జీవితానికి ఓ స్థిరత్వాన్ని ఏర్పరచుకుని .... ఇల్లాలుగా స్థిరపడిపోయిన సారిక.... ఇప్పుడిప్పుడే బయటి ప్రపంచాన్ని కళ్ళ చూస్తుంది. కమల్‌ను వివాహమాడాక.... అతనితో కల్సి.... ఏ ఫంక్షన్‌కూ ఇంతవరకూ అటెండ్ కాన్నిఈమె.... 8/8/87న వీనస్ స్టూడియోలో కమల్ నిర్మించే "సత్య" అనే తమిళ చిత్రం పూజకు కమల్‌తోపాటు తొలిసారిగా హాజరయింది.

ఎంతో ఉత్సాహంతో .... ఆ పూజకు హాజరయిన అతిధుల్ని ఆహ్వానించిన సారిక.... తడబాటుతో తమిళం మాట్లాడటం పసిగట్టిన మా ప్రతినిధి— నవ్వుతూ....


"మేడం తమిళం మీకు రాదుగా — ఎలా మాట్లాడ గల్గుతున్నారు" అని ప్రశ్నిస్తే—



"ఇంటిదగ్గర ట్యూటర్‌ను పెట్టుకుని తమిళం నేర్చుకుంటున్నా" అంటూ జవాబిచ్చింది సారిక.

—శీలం, శీలం, అంటారు.... అనలదేమిటి?? శీలం దిగజారితే శీలం చెడిపోతుంది .... శీలం గుచ్చుకోనంతకాలం శీలం ఉన్నట్లే.... అదే "శీలం" అంటే.

మీసం తీసేసిన హీరోలు.... మొన్న కమల్‌హాసన్ — ఈరోజు కల్యాణచక్రవర్తి



అర్ధరాత్రి ఒంటరిగా వీధివెంట తిరుగుతున్న కనకారావుని.... పోలీసులు పిలిసి సంజాయిషీ అడిగారు....

భలేవార్సార్ .... అసలు సంజాయిషీ చెప్పకునే తెలివే నాకుంటే అదేమిటో మాఆవిడ దగ్గరే చెప్పి ఇంటిలోనే పండుకునేవాడ్నిగా.... ఇలా రోడ్లమ్మటపడి తిరిగే ఖర్మెందుకు పడుతుంది.

# సరికొత్త జంట!..



జంట సంగీత దర్శకులు.... అన్ని భాషల్లోనూ ఉన్నారు. రాజన్—నాగేంద్ర. విశ్వనాధన్—రామ్మూర్తి. రాజు—కోటి. శంకర్—గణేష్. కల్యాణ్‌జీ—ఆనంద్‌జీ.... విశేషమేమిటంటే వీరంతా మగవారే.

కానీ కణ్ణన్, లత అనే దంపతులు.... ఇటీవల జంట సంగీత దర్శకులుగా చిత్ర రంగ ప్రవేశం చేసి.... ఓ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.

# సుహాసిని కూడా రాజకీయాలలోకి దూకేస్తుందా?



ఈమధ్య కాలంలో .... నటి సుహాసిని ... తనకు ఖాళీ దొరికిన సమయాన్నంతా ఫాన్స్ అసోసియేషన్స్‌ను బిల్డప్ చేయటానికే ప్రత్యేకించి మరీ వినియోగిస్తుంది.

ఎవరయినా సరే సుహాసినికి .... మాఊరిలో మీ అభిమాన సంఘం పెట్టాలనుకుంటున్నాం అని రాస్తేచాలు.... ఈమధ్య సుహాసిని దగ్గర్నుంచి ఇమీడియట్‌గా రెస్పాన్స్ వస్తుంది. తగినంత పబ్లిసిటీ మెటీరియల్‌తోపాటు ఆర్థిక సహాయం కూడా అందుతుంది.

ఇంతకాలం లేంది .... ఇంత హఠాత్తుగా ఈవిడకి అభిమానులమీద ఇంత అభిమానం పుట్టుకొచ్చిందేమిటి చెప్మా !! అని ఆలోచిస్తే....


నటి వైజయంతిమాలలా— సుహాసిని కూడా రాజకీయప్రవేశం చేసే ఉద్దేశ్యంలో ఉన్నదని సుస్పష్టమైన సమాచారం అందింది.... రాజకీయ రణరంగంలో తన గెలుపుకు తోడ్పడేందుకే.... ఇప్పట్నించే కూడదీసుకుంటుంది. అభిమానులనే వాడుకుంటును.... గొప్ప తెలివె ???

—ప్యాంటులో దురద పుడితే ?? ● జేబులో చేతులు పెట్టుకుని గోక్కోవాలి

శోభనందాబు హీరో అయితే .... ఇద్దరు హీరోయిన్లు ఉండక తప్పదు .... ఇదే ఒరవడిలో జనవరి 14 న శోభన్ నటించే చిత్రం కోడి దర్శకత్వంలో మరొకటి మొదలవబోతుంది

# బెడిసి కొట్టిన రాధ బెడ్‌గేమ్!!....





అవసానదశలో ఉన్నభర్తని సమీపించి ....

"మీరులేకుండా ఈపాడు ఒంటరి జీవితం నేను భరించలేనండీ—నేనూ మీతోటే వస్తా" అంటూ ముక్కు చీదేసింది.... భార్య.

"ఓసి నియ్యమ్మ కడుపుకాల చచ్చాకకూడా సుఖపడనియ్యవా ఏమిటే నన్ను" అంటూ అసహనంగా అరిచాడా....భర్త.

"అపరదాసిరి మగాడు" అన్నట్లు ప్రవర్తించే సినీ రమణీ మణులు .... ఎన్ని సార్లయినా .... ఎంతమంది మగాళ్ళతోనయినా చేయీ చేయీ కాలూ కాలూ కల్పగలరన్నది నగ్నసత్యం.

మంత్రిగారిని తగులుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందనుకుందేమో "రాధ"....

తన అక్క అంబికతో కొంతకాలం తిరిగి-ఆమెని వదిలేసిన తమిళనాడు మంత్రి "తిరునావుకరసు"ను తగులుకుంది— .... రాజకీయాలన్నా.... రాజకీయ నాయకులన్నా తెగ పడిచచ్చే సరసమ్మ.... తన కూతురు మంత్రితో తిరుగుతుందని తెలిసి ఏమాత్రం — అభ్యంతరం చెప్పలా....

రాధ. ఈ మినిష్టర్‌గార్ని .... టి. నగర్‌లో తన ఫ్రెండ్ ఇంట్లో కల్సుకుంటూ ఉండేది.... ఈ మినిష్టర్‌గాడికి కోకపిచ్చి.... అందునా సినీ కోకలంటే చాలు .... వంటిమీద బట్టల్లేకుండా వీధిన పడటానికయినా సిద్ధపడతాడు.

తీరా రాధ ఇతగాడితో.... తొడ పరిచయాన్ని మరీ ఘాఢంచేసుకున్నాక.... పెళ్ళిమాటెత్తితే....

"పిచ్చిముండా నాకిప్పటికే ఇద్దరు పెళ్ళాలున్నారు.... మరలా నీతో పెళ్ళికెక్కడ సిద్ధపడమంటావ్— కావాలంటే నిన్ను జీవితాంతం నా ఉంపుడుగత్తెగానే ఉంచుకుంటా" అనేవాడు

వ్యవహారం బెడిసికొడుతుందని గ్రహించిన రాధ ఈ విషయాన్ని తల్లి చెవికి చేర్చింది....ఇది విని సరసమ్మ....

"ఆయన చెప్పిందే బెటర్.... ఆయన రాజకీయాల్లో ఉన్నంతకాలం ఆయన కీప్‌గా ఉంటూ ఆయన పలుకుబడిని ఉపయోగించుకోవచ్చు—హాయిగా సినిమాలలో నటిస్తూ డబ్బులూ సంపాయించుకోవచ్చు.... పెళ్ళి చేసుకుంటే ఈ రెండు ఉపయోగాలూ నీకు ఉండవ్" అంటూ హితబోధ చేసింది.

తానిప్పుడు నటిస్తున్న చిత్రాలు త్వరగా ముగించుకుని ఈ మినిష్టర్‌గార్ని పెళ్ళాడి జీవితంలో స్థిరపడిపోదామని తలంచిన రాధ.... తల్లి హితబోధతో ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది. ఎంత నికృష్టమో గమనించారా తారల బతుకులు ???

శంకరాభరణం రాజ్యలక్ష్మిది....? ● అయ్యబాబోయ్... సుఖరోగాం పుట్ట !!

నటి సులక్షణ.... వివాహిత అన్నది మీకు తెలిసిందే. ఆమె ప్రస్తుతం తల్లి కాబోతుంది.... ఇకపై నటనకు స్వస్తి చెప్పి గృహిణిగా గడిపేస్తానంటుంది సులక్షణ.

# ఫైటింగ్ లేడీ డూప్




ఈ ఫొటోలో కన్పించే అమ్మాయిపేరు "కన్నిక".... విజయా గార్డెన్స్‌లో ఓ తెలుగు చిత్రం తాలూకు ఫైటింగ్‌సీన్స్ షూటింగ్ జరుగుతుంది. ఈ అమ్మాయి .... మగవారికన్నా హుషారుగా ఫైట్సులో పాల్గొని వచ్చి చెట్టుకింద రిలాక్సుగా కూర్చుంది.

మన ప్రతినిధి ఈ అమ్మాయిని పలకరించి రాబట్టిన సమాచారం ఇది.... ....

స్టంట్ మాస్టర్స్.... విజయ్, సుబ్రమణ్యం లాంటి వారిదగ్గర.... సినీ స్టంట్స్‌లో మెళకువలను నేర్చుకున్న ఈ అమ్మాయి.... గాజు తలుపులు బద్దలు చేసుకుని దూకేయగలదు.... మంటల్లోంచి దూసుకుపోగలదు.... హార్స్ రైడింగ్ అంటే మహా ఇష్టం ఈ అమ్మాయికి.... 50 అడుగుల ఎత్తునుండి — మగవారిలానే ఏమాత్రం జంకు లేకుండా దూకేయగలదు — పరుగెత్తే గుర్రం మీదనుండి దుమకటం, గుర్రాన్ని కూల్చివేయటం ఎంతో నేర్పరితనంతో చేయగలదు....

సామాన్యమైన ఫైట్స్, కత్తి, కరాటే లాంటి తర విద్యలన్నీ తెల్సిన "కన్నిక" అనే ఈ అమ్మాయి .. నటీమణులు, జయప్రద, రాధ, విజయశాంతి, శ్రీదేవి, మాధవి, జయప్రద, భానుప్రియలకు పలుమార్లు పలు చిత్రాలలో డూప్‌గా నటించింది.


వళ్ళు, కళ్ళు.... అన్నీ బాగుంది కూడా వేషాలు, వేషాలంటూ .... పరాయివారి పడక గదుల్లో దూరకుండా... ఓ మంచి శాఖను ఎన్నుకుని తనకంటూ చక్కని జీవనాధారాన్ని కల్పించుకున్న ఈమెను అభినందించాల్సిందే !!!




## ఇది మీకు తెలుసా?

* కెనడాకు చెందిన టొరెంటో నగరంలోని "ఈటెన్ సెంటర్"లో "సినీ ప్లాక్స్" అనే కాంప్లెక్సులో 1979లో 18 థియేటర్లు నిర్మించబడ్డాయి ఇలాంటి వింత ప్రపంచంలో మరెక్కడా లేదు.
* శ్రీదేవి ఈరోజు.... హిందీలో ఓ చిత్రంలో నటించేందుకు .... 25 లక్షలదాకా డిమేండ్ చేస్తుంది.

—అమాధవి.... ఈడాలంటే ?? కనీసం పదయినా ఉండాలి.... "అంగుళాలు" కాదు...."వేళ్లు"




# సినీ సర్జరీ



"అగ్నిపుత్రుడు" చిత్రంలో ఒక సన్నివేశంలో నాగేశ్వరరావుకు త్రిశూలం దెబ్బ తగిలి ప్రాణా పాయం కలుగుతుంది. ఆయనను వర్షంలో బండిపై వేసుకుని పోతుంటే, విలన్‌లు వెంబ డించడం. బండి చక్రం ఊడి పోవడం అక్కడ శివాలయం ఉండడం. ఆ శివుణ్ని తన తండ్రి ప్రాణాలు కాపాడమని కొడుకులుంగారు, పాట పాడ్డం. పాటలో అర్థంకాని ఆవేశం. పాటకు దేవుడు కరుణించి, ఎద్దును పంపి, ఏదో ఆకు తెప్పించడం ఈ కొడుకులుంగారు. ఆ తల్లిగారు ఆనందంతో ఆకు నవరు. ఆయనకు పూయడం, దాంతో ఆయనకు నయమైపోవడం. తరువాత పిల్లో ఆయన త్రిశూలం తీసుకు గున, గున నడుచుకుంటూ వెళ్ళి విలన్ని చంపడం. అంతా చూస్తుంటే నవ్వు పుట్టుకొస్తుంది.

ఇలాంటి అర్థంలేని పిచ్చి. పిచ్చి సినిమాలు తీసి. ప్రేక్షకులను. వెర్రివెధవ్వలని చేయవలదని కోరుతున్నాను.

—ఎ. తిరుమలరావు—పల్లిగట్టు

ముద్దాయి : సినిమాలు అనేవి కేవలం వ్యాపా రానికే పరిమితం అయిపోతున్నాయి నేటి సినిమాల పరిస్థితి ఉదా॥ ముద్దాయి సినిమాలో జైలర్ శారద మొగుడు గిరిబాబు అర్ధరాత్రి సమయంలో భార్య (శారద) మెయింలో తాళాం గుత్తి తీసు కొని అరకైదీలు వుండే సెల్స్ దగ్గరకు వెళ్ళే సమయంలో సెంట్రల్ జైల్ ఆవరణలో ఒక్క సెంట్రీ కూడ లేడా. సరే ఇంకొక సన్నివేశంలో జైలర్ శారద తన కన్న కూతుర్ని ఒక దొంగను (కృష్ణను) పట్టుకోవడం కోసం గోదావరిలోకి విసిరివేస్తుంది. దాన్ని చూసి దొంగగారు హడా వుడిగా ఈత ఈదుకొని పాపను రక్షిస్తాడు. ఇంకొక సన్నివేశంలో విలన్ కన్నడ ప్రభాకర్ తన భార్య ముచ్చెమటల అరుణతో దేవాలయ ప్రాంగణంలో ప్రదక్షిణ చేసే సమయంలో తన భార్య నాలుగడుగుల మనిషి స్థానంలో అయిదడు గుల శారద ఒకే రకం చీరతో కన్నడ ప్రభాకర్ చుట్టూ తిరగడం దాన్ని ఆ వెధవ గమనించక పోవడం మరీ దారుణం.

ఇంకొక సన్నివేశంలో

సెంట్రల్ జైల్‌లో ఒక హంతకుడిని మార్చ్ స్తాను అని ప్రతిజ్ఞ చేసిన విజయశాంతి భీమ రాజును మార్చడానికి ప్రయత్నము చేయమన్న చేయకుండా హీరో కృష్ణగార్నే మారుస్తానంది. సరే ప్రతిరోజూ హంతకుడి సెల్‌కు వెళ్ళడానికి విజయశాంతికి ఆర్డర్స్ శారదగారి ఇష్టం వచ్చినట్లు ఇచ్చెయ్యవచ్చన్నమాట. ఇదండీ ఈ సినిమా భాగోతం. ఇటువంటి తలాతోకా లేని సినిమాను తెర్రివాకొడుకులు రోజూ హౌసఫుల్ చేస్తున్నా రంటే మీరే ఆలోచించండి.

తమ్మిణా వరసింహారావు—కోవల్లె

# యల్.వి. ప్రసాద్‌కు యాంటిసిపేటరీ బెయిల్


తెలుగు, తమిళ, హిందీ చలనచిత్ర నిర్మాత, దర్శకుడు, ప్రసాద్ స్టూడియో, కలర్‌లాబ్ అధినేత అయిన యల్. వి. ప్రసాద్.... మద్రాస్ హైకోర్టును.... యాంటిసి పేటరీ బెయిల్‌కోసం అభ్యర్థించిన విషయం తెల్సి.... అంతటి పెద్ద మనిషికి.... యాంటిసి పేటరీ బెయిల్ అవసరమేమిటాన్న అనుమానంతో.... చకచకా పరిశోధిస్తే మనకు లభించిన సమాచారం ఇది.

వినోద్‌ఖన్నా, డింపుల్‌కపాడియాలు నటించిన "ఇన్‌సాఫ్" అనే హిందీ చిత్రం ఇటీవలే ....అన్ని ముఖ్య కేంద్రాల్లోనూ రిలీజ్ అయింది ఈ చిత్రానికిగాను సెన్సార్ సమయంలో .... కొన్ని అర్థనగ్న నృత్య దృశ్యాలు, ఒక కేబరే డాన్స్, ఒక రేప్‌సీన్, ఒక బెడ్‌రూం సీన్, సెన్సార్‌వారు అభ్యంతరం చెప్పి తొలగించటం జరిగింది.

కానీ నిర్మాతలు ఈ చిత్రంనుండి కటింగ్స్ తొలగించకుండానే యధాతధంగా చిత్రాన్ని రిలీజ్ చేయటంతో .... సెన్సార్ బోర్డువారు వెంటనే చర్య తీసుకుని ఈ చిత్రానికి చెందిన ప్రింట్సును సీల్ చేసి.... నిర్మాతలపై కేసు బనాయించటం జరిగింది.


"బొంబాయికి చెందిన అదిత్య ఫిలిం కంపెనీకి మా ప్రసాద్ ప్రొడక్షన్‌కూ, టెక్నికల్ అగ్రిమెంట్స్ ఉన్న కారణంగా ఈ చిత్ర నిర్మాణానికి మేం సహకరించిన మాట వాస్తవం. కానీ సెన్సార్‌వారు ఆరోపించిన నేరానికి మేం బాధ్యులం కాదంటూ"....

యల్. వి. ప్రసాద్, రమేష్ ప్రసాద్, ఆర్



వి. యం. కె. ప్రసాద్ అనే ఈ ముగ్గురూ.... మద్రాస్ హైకోర్టునుండి యాంటిసిపేటరీ బెయిల్ పొందారు. "జస్టిస్ పద్మినీ జేసుదురై" వీరికి బెయిల్ మంజూరు చేశారు.

బడాబడా వ్యక్తులు, బడాబడా సంస్థలే ఇలా చీటింగ్‌పనులు చేస్తుంటే .... కోట్లు గడించిన వీరు కూడా ధనాశతో అవినీతికి పాల్పడుతుంటే .... నీతికి తావెక్కడ ???




## హిట్ హిట్ సూపర్ హిట్ ....



"హిట్ హిట్ సూపర్ హిట్".... ఇంతచిన్న పుస్తకంలో.... ఎంతెంత మేటరో ? మిమ్మల్ని అభినందించటానికి మాటలే కరువయ్యాయి.

ఎ. నారాయణరావు
—శ్రీకాకుళం

—ఆడది...."పోరా పోకిరీ .... అంటే పొమ్మనేనా ?? నో నో !! రారమ్మని...."ఆడవారి మాటలకు

"వేటి అమ్మల"…. ఇటీవలే హోటల్ బిజినెస్ ప్రారంభించింది…. ఇక బుకింగ్‌లకోసం పరాయి హోటళ్ళలో రూములు బుక్ చేసుకునే అవసరం లేదీమెకు



## తెలుగు నిర్మాతలూ కళ్ళు తెరవండి!

ఈ ఫొటోలో చిరునవ్వుతో కన్పిస్తున్న "పూర్ణిమ" అనే ఈ అమ్మాయి…. మన తెలుగింటి ఆడబడుచు. మచిలీపట్నంలో పుట్టి పెరిగి …. మద్రాస్‌లో ప్రస్తుతం …. ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లో ట్రెయినింగ్ అవుతున్న ఈ అమ్మాయి…. మంచి నటి మాత్రమే కాదు…. చక్కని రచయిత కూడా.

పూర్ణిమలోని టేలెంట్‌ను గుర్తించిన తమిళ దర్శక నిర్మాతలు ఇప్పటికే ఈమెకు నాల్గు చిత్రాలలో అవకాశం కల్పించారు. "తెలుగింటి ఆడపడుచును అయ్యుండీ …. తమిళుల చేత గుర్తింపబడటం నా దురదృష్టం" అంటుంది— పూర్ణిమ.

మన తెలుగు దర్శక నిర్మాతలేమో…. తెలుగు అమ్మాయిల్ని గాలికి వదిలేసి…. పరభాషా నాయికల కోసం గొర్రెల్లా ఎగపడుతున్నారు. ఈరోజు తెలుగు తెరమీద సూపర్ హీరోయిన్స్‌గా చెలామణి అవుతున్న ఒక్క నటీమణీ— తెలుగింటి ఆడపడుచు కానేకాదంటే మీరు ఆశ్చర్యపోవచ్చుగానీ— ఇది నిజం. అందుకే అంటారు పెద్దలు "పొరుగింటి పుల్లకూర రుచి" అని. ఇప్పటికయినా మించిపోయింది లేదు— మన తెలుగు నిర్మాతలు ఈ తెలుగు నటీమణిలోని టేలెంట్‌ను గుర్తించి మన తెలుగు చిత్రాలలో అవకాశాలు కల్పిస్తే — తెలుగువారుగా మనమూ సంతోషిస్తాం.



మిత్రుల్ని ఇంటికి భోజనానికి పిల్చాడు …. విశ్వనాథం…. వాళ్ళొచ్చేముందు…. టేబుల్ మీదున్న పాకెట్ ట్రాన్సిస్టర్, అలారం టైంపీస్, వంకెనున్న కెమేరాతీసి భార్యకిచ్చి బీరువాలో పెట్టమన్నాడు…

"అదేంటండీ… మీస్నేహితులంతా దొంగబుద్ధికలవారా" అడిగింది భార్య ఆశ్చర్యంగా …

"అబ్బా! అదేం కాదులేవే… వాళ్ళా వస్తువుల్ని గుర్తుపడతారేమోనని" నసిగాడు భర్త.

## 'సినీ విస్డం'



కేవలం కాఫీ త్రాగినంత ఖర్చుతో ఆణిముత్యం లాంటి ఓ సినీ పత్రికను అందించిన …. ఎడిటర్‌ను అభిమానించకుండా ఉండలేం.

కొరంకి వెంకట శివన్నారాయణ - గాలివారిపాలెం


మన సినీ గూఢచారి…. "సినీ విస్డం"లా పాఠకుల మనసుల్లో పది కాలలపాటు నిల్చిపోవాలని…. కోరుకునే మీ అభిమాని.

ఎస్. బి. రాజు—ఏలూరు

—అబ్బా— నాది చాలా చిన్నది— ఎలా ??

సో సింపుల్— లావు పెరగాలంటే టీడీకుల!

పొగ— పొడవు పెరగాలంటే— పొట్టి కాయకు కట్టెపట్టు రాయి కట్టడమే.




కృషికి తోడుగా .... సాహసం — ఆత్మ స్థయిర్యం ఉన్న మనిషి జీవితంలో ఏదయినా సాధించగలడనటానికి చక్కని నిదర్శనం.... రాంబోగా జగత్ విఖ్యాతి గాంచిన నటుడు— సిల్వెస్టర్ స్టాలన్ జీవితమే.

ఈరోజు అమెరికా ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసినా.... స్టాలన్ తప్పక గెలుస్తాడన్న విశ్వాసం అమెరికన్స్‌లో ఉంది. నిజ జీవితంలో ఇంతటి మహోన్నతమైన స్థాయికి ఎదిగిన స్టాలన్ గత జీవితం ఏమిటో పరిశీలించండి.

1946 లో ఓ అతిసామాన్య ధర్మాసుపత్రిలో .... పుట్టుకతోనే అనారోగ్యాలతో జన్మించాడు —స్టాలన్. ఇతనికి పదకుండేళ్ళ వయసులోనే ఇతని తల్లిదండ్రులు — విడాకులు తీసుకుని విడిపోవటంతో.... స్టాలన్ జీవితం.... దారు తెగిన గాలిపటంలా మారింది.

ఫిలడెల్ఫియా నగరంలో .... చదువు కొనసాగిస్తూ... సకాలంలో స్కూల్ ఫీజ్ చెల్లించలేరన్న కారణంగా అనేకమార్లు స్కూల్ నుండి గెంటివేయబడి అవమానాలతోపాటు దుర్భర అవస్థలపాలయిన ఇతగాడు.... అతి కష్టంమీద స్కూల్ చదువు పూర్తి చేశాడు.

ఆ తర్వాత స్వయంకృషితో .... యూరప్ వెళ్ళి— 21 ఏళ్ళు నిండేనాటికి పై చదువులు పూర్తి చేసుకుని అమెరికాకు తిరిగొచ్చాడు.

మొదటి నుండి.... నటనపై మక్కువ ఉన్న స్టాలన్.... అమెరికాలోని ఎందరో టీవీ చిత్ర నిర్మాతల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగాడు. కనీసం ఓ చిన్న వేషమన్నా యివ్వమంటూ....

గొంతు బాగోలేదని కొందరు— పర్సనాలిటీ బాగోలేదని మరికొందరు — అవహేళన చేశారే తప్ప ఎవరూ ఇతగాడ్ని ఆదరించలేదు. చదువుకుని పని దొరకని నిరుద్యోగిగా— జీవితాన్ని గర్భ దరిద్రపు ఛాయల్లో గడిపిన స్టాలన్ .... మూటలు మోసే కూలీగా పని చేశాడు. కార్లు తుడిచి కొన్నాళ్ళు కడుపు నింపుకున్నాడు. జంతుప్రదర్శన శాలలో — క్రూర మృగాలకి ఆహారం అందించే కూలివానిగా పని చేశాడు....

కాలే కడుపుతోనే అప్పట్లో— కొన్ని కథలు. నాటికలు వ్రాశాడు —"స్టాలన్". ఏనాటికయినా తనలోని నటుడ్ని రచయితను ఈ ప్రపంచం గుర్తిస్తుందన్న గొప్ప నమ్మకమే స్టాలన్ జీవితంలో అమృతంలా పనిచేసింది.

ఆ తరువాత ఓ రోజు .... మిత్రుని వెంట స్టూడియో చూడాలని వెళ్ళినపుడు .... ఓ టీవీ సీరియల్ లో మొరటువాని పాత్ర వేసే అవకాశం లభించింది —స్టాలన్‌కు.... ఈ పాత్రను కడు సమర్థవంతంగా పోషించి పలువురి మన్ననలందుకున్న —స్టాలన్‌కు ఆపై వరుసగా టీవీ సీరియల్స్‌లో అవకాశం రావడం.... ఆ తరువాత రచయితగా కూడా మంచి పేరు రావటం జరిగింది. ఆ తర్వాత "రాకీ" చిత్ర నిర్మాణం జరగటం.... రాకీ-1. రాకీ-2. రాకీ-3 చిత్రాలతో- నటుడిగా స్టాలన్ జగత్ విఖ్యాతి గాంచటం జరిగిపోయింది. అతి సాధారణ స్థితినుండి మేరు పర్వతమంత ఎత్తుకు ఎదగటానికి స్టాలన్‌కు ఉపయోగపడింది. మూడే మూడు అంశాలు .... ఒకటి కృషి.... రెండు సాహసం, చొరవ .... మూడు ఆత్మ స్థయిర్యం ●

—పని చేసేది దేనికి....? ●"కడుపు" కోసం.

# స్నేహ సామ్రాజ్యం



పేరు :- పి. రాధాకృష్ణ
అడ్రస్ :- కొంకుదురు - 533345
హాబీలు :- విమర్శనాత్మక పత్రికలు చదవడం, కలం స్నేహం
ఆశయం :- జర్నలిస్టుగా మారి స్వార్థ రాజకీయ నాయకుల భరతం పట్టాలని.



పేరు :- బి. సుదర్శన్, ఫైనల్ బి. ఇ.
అడ్రస్ :- 2-6-5; శివరావుపేట; భీమవరం - 534202
వయస్సు :- 20 సంవత్సరాలు
హాబీలు :- కలం స్నేహం, హేతువాద పరిశీలన.
ఆశయం :- మరో ప్రపంచపు అంచులవైపు పయనించాలని.
చదువు :- బి. ఇ. (ఎలక్ట్రానిక్స్)



పేరు :- వి. సత్యనారాయణ
అడ్రస్ :- డోర్ నెం. 11-1-7
టి. యమ్. పి. రోడ్
పెద్దాపురం - 533437
వయసు :- 23, చదువు :- 7వ తరగతి.
హాబీ :- ఎన్. టి. ఆర్. ఫ్యాన్స్ అందరిని కరస్పాండెంట్ చేయుట



పేరు :- యస్. శివానంద్
అడ్రస్ :- మెయిన్ రోడ్, బెల్లంపల్లి-504251
హాబీలు :- నాటకాలు, ఫోటోగ్రఫీ, జర్నలిజం.
ఆశయం :- మంచి కళాకారుడిగా గుర్తింపు పొందాలని.



పేరు :- కె. వెంకట శివన్నారాయణ
అడ్రస్ :- గాలివారిపాలెం నగరం - 52268
హాబీలు :- డ్యాన్స్, స్నేహం
ఆశయం :- నా స్నేహితుడు కొండలరాయుడు నేను ఎప్పుడూ! విడిపోకూడదని. "కొట్టితే! కొండనే కొట్టాలన్నదీ"
ప్రస్తుతం :- చదువు



పేరు :- గరిగ నర్సయ్య (టీచర్)
వయసు :- 21 సం॥లు
అడ్రస్ :- తడకల క్వార్టర్స్ (పోస్టు)
రామకృష్ణపూర్, అదిలాబాద్ జిల్లా - 504301
హాబీలు :- కలం స్నేహం, రచనలు పంపడం, జోక్స్ వ్రాయటం, పత్రికలు చదవడం.
ఆశయం :- "జర్నలిస్ట్ నవ్వాలని"
ప్రస్తుతం :- ప్రైవేట్ స్కూల్ టీచర్‌ని



పేరు :- సి. హెచ్. రమేష్‌బాబు బి.యస్‌సి.
అడ్రస్ :- క్వార్టర్ నెం. యల్.ఐ.జి.హెచ్
107 "బి" టైప్
హౌసింగ్ బోర్డ్ కాలనీ
అదిలాబాద్ - 504001
హాబీలు :- పత్రికా పఠనం, కలం స్నేహం, ప్రకృతి ఆరాధన.
వయసు :- 22 సంవత్సరాలు
ఆశయం :- రచయిత కావాలని
ప్రస్తుతం :- టీచర్ (యస్. జి. కె. విద్యామందిర్)

PRINTED AND PUBLISHED BY VATLURI NARAYANA RAO
ON BEHALF OF SUDHA PUBLICATIONS.

REGD NO H/VJ. 227

# సినీ గూఢచారి

బాండ్ 007



చ్చితుగ్లక్ పాలనలో ఫిలింనిర్మాతల పాట్లు!